


# మన దునియా

Our News Our World

RNI Number
TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం






సంపుటి: 04 సంచిక: 36 సోమవారం అక్టోబర్ 12, 2026 వెల: రూ.4.00


## కల్తీ నూనెల విక్రయాల దందా

# ఇష్టారాజ్యమైంది

**ఉమ్మడి, నిజామాబాద్ జిల్లా: మన దునియా: ప్రతినిధి :**

**ఇష్టారాజ్యమైంది**

.నిజామాబాద్ జిల్లాలో కొందరు నూనె వ్యాపారుల ఆగడాలు ఆడిందే ఆటగా.. పాడిందే పాటగా మారింది. ఓవైపు నిత్యావసర సరుకుల ధరలతో సామాన్య ప్రజలు ఆందోళన చెందుతుండగా మరోవైపు కల్తీ నూనెల వ్యవహారంతో జనం బెంబేలెత్తిపోతున్నారు. ఏది అసలో.. ఏదో కల్తీనో తెలియక అయోమయానికి గురతున్నారు. జిల్లాలో కొందరు బడా వ్యాపారస్తులు అక్రమ మార్గంలో కల్తీ నూనెను తయారు చేస్తూ గుట్టుచప్పుడు కాకుండా దందాను సాగిస్తున్నారు. లూస్ ఆయిల్ అమ్మొద్దని ప్రభుత్వం నుంచి నిబంధనలు ఉన్నప్పటికీ కొందరు వ్యాపారులు కొత్త పేర్లతో ఎత్తుగడలు వేస్తూ దందా సాగిస్తున్నారు. కల్తీని అరికట్టాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిజామాబాద్ జిల్లా కేంద్రంగా గాంధీ చౌక్, మార్కెట్ రోడ్డు. పరిసర ప్రాంతాలకు హోల్సేల్ అమ్మకాలను సాగిస్తున్నట్లు తెలుస్తోంది.

### జిల్లా కేంద్రంగా వ్యాపారం..

జిల్లా కేంద్రం మార్కెట్లో కొందరు ఆయిల్ బ్రాండ్ పేరుతో బోర్డులు పెట్టుకుని షాపుల్లో యథేచ్ఛగా దీపం నూనె పేరుతో లూజ్ ను నేను పావు లీటరు రూ.53, అర లీటరు రూ. 110, లీటరు నూనె రూ. 160 ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. మార్కెట్లో డ్రమ్ములు, ప్లాస్టిక్ క్యాన్లు, తంసప్ బాటిళ్లలో కొలతలు చేస్తూ తూకం వేసి అధిక ధరలకు బహిరంగంగానే అమ్మకాలు సాగిస్తున్నారు. ఇంతే కాకుండా గానుగు పట్టిన నూనె పేరుతో పల్లి, నువ్వులు, ఆముదం వంటి వివిధ రకాల నూనెలను లీటర్లలో విక్రయిస్తున్నారు. ఏది కల్తీ, ఏది అసలు నూనె అనేది గుర్తుపట్టడం వీలుకాక సామాన్య జనం ఈ నూనెను కొనుగోలు చేస్తున్నారు. కల్తీ నూనెల తయారీ కేంద్రాలపై కల్తీ ఆహార నియంత్రణ అధికారుల తేటతెల్లమవుతుంది. నిర్లక్ష్యం

### దీపం నూనె పేరుతో..

వరుస పండుగలు నవరాత్రి, దేవి శరన్నవరాత్రుల లో సీజన్ మొత్తంగా కల్తీ నూనె విక్రయాలు సాగించే వ్యాపారులకు కలిసి వస్తుంది. దీపం నూనె పేరుతో నిజామాబాద్ జిల్లా కేంద్రం మార్కెట్ తో పాటు కామారెడ్డి తోపాటు జిల్లా కేంద్రం నిజామాబాద్ జిల్లా గాంధీ చౌక్ వంటి పెద్ద పెద్ద పట్టణాలలో బడా వ్యాపారస్తులు కల్తీ నూనె విక్రయాలు సాగిస్తున్నారని సమాచారం పల్లె గ్రామాల ప్రజలు పలు బ్రాండ్లతో ఉన్న దీపం నూనె బాటిల్స్ ను కొనలేని స్థితి వారు లూజ్ దీపం నూనెను వాడుతుండడం వ్యాపారస్తులకు కలిసి వస్తుంది. ఈ పెద్ద పట్టణాల మార్కెట్లలో కల్తీ నూనెను గుట్టు చప్పుడు కాకుండా గోడౌన్లలో నిల్వచేసి రహస్య ప్రాంతాలకు తరలిస్తున్నారని సమాచారం. అధికారుల తనిఖీలు లేకపోవడంతో అక్రమంగా కల్తీ నూనె వ్యాపారం కామారెడ్డి, జిల్లాలో బోధన్, ఆర్మూర్ మార్కెట్ రోడ్డు. బాల్కొండ కమ్మర్పల్లి. డిచ్పల్లి, ధర్పల్లి. మండలాల్లో మార్కెట్. అడ్డగోలుగా బ్రాండెడ్లను పోలిన విధంగా నకిలీ ఆయిల్ తయారు చేస్తూ కల్తీ నూనెను మార్కెట్లలో నింపేస్తున్నారు. ధనార్జనే ధ్యేయంగా వ్యాపారాన్ని సాగిస్తున్నారు.

### బ్రాండ్ల పేరిట కనికట్టు..

గానుగు పట్టి తీసిన పల్లి, తవుడు, నువ్వుల నూనె బ్రాండ్ల పేరుతో కిరాణా షాపుల్లో సామాన్య ప్రజలకు అంటకడుతూ వ్యాపారస్తులు నూనెల పేరును చెప్పి కనికట్టు చేస్తున్నట్లు తెలుస్తోంది. తాజాగా నిజామాబాద్ పట్టణంలోని ఓల్డ్ శ్రీదేవి థియేటర్, తిరుమల టాకీస్ చౌరస్తా. దగ్గర ట్రేడర్స్ హోల్ సేల్ ల్ షాపు వ్యాపారి డ్రమ్ములో నుండి తీసిన లూజ్ ఆయిల్ లీటర్ రూ.160 ధరకు విక్రయించడంతో గమనించిన స్థానికులు మున్సిపల్ అధికారులకు సమాచారం అందించారు. దీంతో ఆ షాపులో అధికారులు అధికారులు లూజ్ గా అమ్ముతున్న ఆయిల్ ను సీజ్ చేసి శాంపిల్ కోసం ఆఫీసుకు తరలించారు. కాగా షాపుయజమాని మాత్రం నకిలీ కాదు దీపం నూనె అంటూ అధికారులకు తెలియజేశాడు. నూనెను డ్రమ్ముల్లో నుండి లూజుగా అమ్మడం అధికారులను సైతం విస్తుగొలిపింది. శాంపిల్ టెస్ట్ కోసం కు పంపిస్తామని అధికారులు తేల్చి చెప్పారు. ఇంత వరకు బాగానే ఉన్నా తనిఖీ చేసిన మున్సిపల్ సంబంధిత అధికారి ఒకరు షాపు యజమానికి పరిచయం ఉండడంతో సాయంత్రం వరకు లూజ్ ఆయిల్ డ్రమ్మును బయట ఉంచి అక్కడి నుండి వెళ్లిపోయారు. ఆ డ్రమ్ములో నుండి వ్యాపారి కొంత నూనెను తరలించినటు తెలుస్తోంది. పిర్యాదు.

### నామమాత్రపు తనిఖీలు..

జిల్లాలో ఇప్పటి వరకు ఫుడ్ సేఫ్టీ అధికారులు ఎక్కడ తనిఖీలు చేసిన దాఖలాలు కనిపించడం లేదని పలువురు అంటున్నారు. ఆహార కల్తీ నియంత్రణ శాఖలో అధికారులు ఉన్నట్ల లేనట్ట అనే విధంగా మారిందనే ప్రజలు వాపోతున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆహార కల్తీ నియంత్రణ అధికారి నిద్రమత్తు నుండి మేల్కొకపోవడంతో కల్తీల దందా మితిమీరిపోతుందని అనుమానం లేకపోలేదు. జిల్లాలో కొన్నిప్రాంతాల్లో అక్కడక్కడ తనిఖీలు చేసిన నామమాత్రపు జరిమానాలు విధిస్తూ చేతివాటానికి అలవాటు పడినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయమై జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ కు సమాచారం కొరకు ఫోన్ చేసినప్పటికీ ఎంతకీ స్పందించలేదు.

**నిజామాబాద్ జిల్లా జిల్లాలో కొందరు నూనె వ్యాపారుల ఆగడాలు ఆడిందే ఆటగా.. పాడిందే పాటగా మారింది.**

**నిజామాబాద్ జిల్లా : కల్తీ నూనెల విక్రయాల దందా**






మన దునియా
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం
సోమవారం
అక్టోబర్ 12, 2026

# కామారెడ్డి జిల్లాలో ట్రాన్స్‌ఫార్మర్ చోరీ ముఠా అరెస్ట్ - 19 కేసుల్లో ప్రమేయం

## బిచ్కుందలో అంతరాష్ట్ర దొంగ సత్నామ్ సింగ్ పట్టివేత

**ఉమ్మడి,నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధిలి:**

కామారెడ్డి జిల్లా.బిచ్కుందలో ట్రాన్స్ ఫార్మర్ చోరీ కేసులో పోలీసులు మరో అంతరాష్ట్ర నిందితుడిని అరెస్ట్ చేశారు. బావమరిది షంషేర్ సింగ్తో కలిసి కామారెడ్డి జిల్లాలో వరుస చోరీలకు పాల్పడినట్లు తేలింది.జిల్లా ఎస్పీ ఎం.రాజేష్ చంద్ర ఆదేశాలతో బాన్సువాడ డీఎస్పీ పి.విఠల్ రెడ్డి పర్యవేక్షణలో బిచ్కుంద సీఐ రవికుమార్, సీసీఎస్ సీఐ సంతోష్ గౌడ్, బిచ్కుంద ఎస్సై రాజు ఆధ్వర్యంలో మూడు ప్రత్యేక బృందాలు దర్యాప్తు చేపట్టాయి.గోపన్పల్లి శివారులోని ప్రభుత్వ ఐటీఐ కళాశాల ఆవరణలోని ట్రాన్స్ ఫార్మర్ను ధ్వంసం చేసి రాగి తీగలు, బుష్ రాడ్లు, ఆయిల్ దొంగిలించిన ఘటనపై ఏఈ సోలేటి పవన్ కుమార్ ఫిర్యాదుతో కేసు నమోదైంది.దర్యాప్తులో భాగంగా 11.10.2026 మధ్యాహ్నం 1 గంటకు ఫట్లపూర్ శివారులోని రాజస్థాన్ ధాబా సమీపంలో గస్తీలో ఉన్న బిచ్కుంద ఎస్సై సిబ్బంది అనుమానాస్పదంగా హోండా యునికార్న్ (పీస 22 దీజీ 7881)పై వెళ్తున్న వ్యక్తిని పట్టుకున్నారు. అతడు మహారాష్ట్ర పర్భాని జిల్లా జరి ప్రాంతం భయ్ గల్లీకి చెందిన సత్నామ్ సింగ్ చందూ సింగ్ బావరి (39)గా తేలింది.

**విచారణలో వెలుగులోకి వచ్చిన విషయాలు:**

సత్నామ్ సింగ్ తన బావమరిది తక్ షంషేర్ సింగ్తో కలిసి జాతీయ రహదారుల పక్కన ఉన్న వ్యవసాయ పొలాల్లోని ట్రాన్స్ ఫార్మర్లను టార్గెట్ చేశాడు.మొత్తం 19 ట్రాన్స్ఫార్మర్ చోరీ కేసుల్లో ప్రమేయం ఉన్నట్లు గుర్తింపు.షంషేర్ సింగ్ను భిక్నూర్ పోలీసులు 10.10.2026న అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించారు.

**చోరీ విధానం**

సెల్ఫోన్లు స్విచ్ ఆఫ్ చేసి, సైకిల్ ట్యూబ్లో రంపపు బ్లేడ్ను పొడవాటి కర్రకు కట్టి, విద్యుత్ సరఫరా నిలిపివేసి ట్రాన్స్ ఫార్మర్లను కిందకు దించి, స్పానర్లు, కట్టర్లతో రాగి కాయిల్స్ చోరీ చేసేవారు.నిందితుడి వద్ద నుంచి ద్విచక్ర వాహనం, వివో 39 5+ మొబైల్, టార్చ్, స్క్రూడ్రైవర్, కట్టర్, ప్లయర్, సుత్తి, ఇనుప రాడ్, రాగి కాయిల్స్ స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన బిచ్కుంద సీఐ రవికుమార్, సీసీఎస్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్, ఎస్సై గుండెల రాజు, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, ఐటి కోర్ టీమ్ హెడ్ కానిస్టేబుల్ గణపతి, కానిస్టేబుళ్లు శ్రీనివాస్, లక్ష్మీకాంత్, మోహన్లను ఎస్పీ అభినందించారు.





# రైతులు సబ్ స్టేషన్ ను ముట్టడించారు.

## అప్రకటిత విద్యుత్ కోతలపై రైతుల ఆందోళన రైతులు ధర్నా:

**నిజామాబాద్ జిల్లా మన దునియా: ప్రతినిధి: మాక్లూర్,**

నిజామాబాద్ జిల్లా అప్రకటిత విద్యుత్ కోతలకు నిరసనగా అడవి మామిడిపల్లి గ్రామంలో రైతులు సబ్ స్టేషన్ ను ముట్టడించారు.ఆదివారం నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గం. మాక్లూర్, మండలం అడవి మామిడిపల్లిలో పంటలకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. రైతుల ఆందోళనతో ట్రాఫిక్ జాం కావడంతో పోలీసులు వారిని అరెస్టు చేశారు. రైతుల అరెస్టును ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. అరెస్ట్ చేసిన రైతులను వెంటనే విడుదల చేయాలని, రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. రైతుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



# బాలా త్రిపుర సుందరి దేవిగా అమ్మవారి దర్శనం

## శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

**కామారెడ్డి జిల్లా మన దునియా**

ఉమ్మడి కామారెడ్డి జిల్లా,నిజాంసాగర్ మండలంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం నిజాంసాగర్, అక్టోబర్ 11: ఉమ్మడి నిజాంసాగర్ మండలంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా ప్రారంభమయ్యాయి. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొలిరోజు అమ్మవారు బాలా త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిజాంసాగర్ మండలంలోని గోర్గల్ గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మాజీ ఎంపీపీ పట్లోళ్ల జ్యోతి, మాజీ సీడీసీ చైర్మన్ దుర్గారెడ్డి, గ్రామ సర్పంచ్ లక్ష్మి అమ్మవారిని





దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.తొలిరోజు నుంచే ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించడంతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. తొమ్మిది రోజులపాటు అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి పూజలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. శరన్నవరాత్రి ఉత్సవాలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రెచ్చిపోతున్న ఏటీఎం దొంగలు.. రూ.లక్షల్లో నగదు క్షణాల్లో మాయం

## భారీ దొంగతనం పోలీసులకు సవాల్ విసురుతున్న దొంగలు :

## ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఏటీఎం దొంగల ఆగడాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి.

**ఉమ్మడి: నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి :**



ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఏటీఎం దొంగల ఆగడాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. జిల్లా సరిహద్దులు కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాలకు ఆనుకుని ఉండటంతో ఇతర రాష్ట్రాలకు చెందిన ముఠాలు సులభంగా వచ్చి చోరీలకు పాల్పడి పరారవుతున్నాయి. గత ఏడాది కాలంగా జిల్లాలో నమోదైన చోరీలను పరిశీలిస్తే ఇదే అర్థమవుతోంది.

**ఎటీఎం నిఘా కరువైందా..?**

దొంగలు వినూత్న రీతిలో చోరీలు చేస్తున్నారు. గ్యాస్ కట్టర్ ఉపయోగిస్తూ డబ్బులు రాకపోతే ఏకంగా మిషన్లనే ఎత్తుకెళ్తున్నారు. గత రెండేళ్లలో జరుగుతున్న ఘటనలో రూ.లక్షల్లో దుండగులు కొల్లగొట్టిన ఘటనలు ఉన్నాయి. వరుస ఘటనలతో ఏటీఎంల వద్ద నిఘాపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**ఎటీఎం గ్యాస్ కట్టర్ సాయంతో..**

దొంగలు ఇప్పుడు కొత్త పంథాను ఎంచుకున్నారు. ఏటీఎం మిషన్?ను పగలగొట్టేందుకు గ్యాస్ కట్టర్లను వాడుతున్నారు. గతేడాది జనవరి 12న బిచ్కుంద మండల కేంద్రంలో తెల్లవారుజామున వచ్చిన నలుగురు దుండగులు ఏటీఎం కేంద్రంలోకి చొరబడి ఏకంగా రూ.3.95 లక్షల నగదుతో సహా ఏటీఎం మిషన్?నే వాహనంలో ఎత్తుకెళ్లారు. అదే రోజు పిట్లం మండల కేంద్రంలోని ఎస్బీఐ ఏటీఎంలో మరో ముఠా చోరీకి పాల్పడింది. ఏటీఎం లోపల ఉన్న సీసీటీవీ కెమెరాపై స్ప్రే కొట్టి, గ్యాస్ కట్టర్?తో ఏటీఎంను కట్ చేసి రూ.17 లక్షలు దోచుకెళ్లారు. తాజాగా గాంధారి మండల కేంద్రంలో శనివారం అర్ధరాత్రి 1.21 గంటలకు స్కార్పియో వాహనంలో వచ్చిన దుండగులు పోలీసుల కళ్లుగప్పేందుకు నైటీలు వేసుకుని వచ్చారు. గ్యాస్ కట్టర్?తో ఏటీఎంను కట్ చేసి అందులో నగదు ఉన్న బాక్సులను ఎత్తుకెళ్లారు.

**రూ. లక్షల్లో నగదు మాయం**

జిల్లాలో జరుగుతున్న ప్రతి చోరీ లక్షల్లోనే ఉంటోంది. గతేడాది డిసెంబర్ 27న నిజామాబాద్ నగరంలోని ఆర్యనగర్?లో దొంగలు బరితెగించారు. ఒకే రోజు.. కేవలం 20 నిమిషాల వ్యవధిలో ఎస్బీఐ, డీసీబీ బ్యాంకులకు చెందిన రెండు ఏటీఎంలను లక్ష్యంగా చేసుకున్నారు. ఈ రెండు చోట్ల కలిపి సుమారు రూ.40 లక్షల వరకు దోచుకెళ్లారు. ఈ ఘటనలో దొంగలు ఫేక్ నంబర్ ప్లేట్ ఉన్న కారులో వచ్చి, మాస్కులు ధరించి చోరీకి పాల్పడ్డారని పోలీసుల విచారణలో తేలింది.

**ఏటీఎం కార్డులు మార్చి నగదు అపహరణ**

పెద్ద మొత్తంలో దోపిడీలే కాకుండా, ఏటీఎం కేంద్రాల వద్దకు వచ్చే అమాయక ప్రజలను మోసం చేసి నగదు కాజేసే ఘటనలు కూడా పెరిగాయి. కామారెడ్డి పట్టణంలో డబ్బులు డ్రా చేసేందుకు వచ్చిన ఓ వ్యక్తికి సాయం చేసే నెపంతో అతని కార్డును మార్చి, అతని ఖాతా నుంచి రూ.40 వేలు కాజేశారు. ఇదే తరహాలో మాచారెడ్డి మండలంలో ఓ రైతు ఏటీఎంకు వెళ్లగా, అక్కడే మాటు వేసిన దుండగులు రైతు కార్డును కొట్టేసి, ఇతర ప్రాంతాల్లో నగదు డ్రా చేశారు. దీంతో బాధిత రైతు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. గతంలో కామారెడ్డిలోని యాక్సిస్ బ్యాంక్ ఏటీఎంలో రిపేర్ చేయడానికి వచ్చామని చెప్పి ఓ వ్యక్తి నుంచి రూ.50 వేలు కాజేసిన ఘటన కూడా ఉంది.

**కట్టడి చేయడంలో విఫలం..**

జిల్లాలో వరుస చోరీలు జరుగుతున్నా బ్యాంకర్లు, పోలీసులు కట్టడి చేయడంలో పూర్తిగా విఫలమవుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. జిల్లాలోని చాలా ఏటీఎం కేంద్రాల వద్ద సెక్యూరిటీ గార్డులు లేరు. ఉన్నా కూడా రాత్రి వేళల్లో ఉండటం లేదు. సీసీటీవీ కెమెరాలు చాలా చోట్ల పనిచేయడం లేదు. అలారం వ్యవస్థలు కూడా నిర్వీర్యంగా మారాయి. రాత్రి వేళల్లో పోలీసుల గస్తీ కూడా సరిగా లేకపోవడంతో దొంగలకు ఇది వరంగా మారిందన్న ప్రచారం సాగుతోంది. చోరీ జరిగిన తర్వాత హడావుడిగా క్లూస్ టీమ్?తో విచారణ చేసి చేతులు దులుపుకుంటున్నారే తప్ప, ముందస్తు చర్యలు తీసుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి

మన దునియా
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం
సోమవారం
అక్టోబర్ 12, 2026

# నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించాలి: ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**మన దునియా హనుమకొండ:**

జ్యోతి ప్రజలన చేసి అధికారికంగా ఉత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని దంపతులు.. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు, వారి సతీమణి శ్రీమతి నాయిని నీలిమ రెడ్డి గారితో పద్మాక్షి దేవాలయంలో అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి నవరాత్రి ఉత్సవాలను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ.. నవరాత్రి ఉత్సవాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు, ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకలని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.

ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నాగిళ్ల పద్మనాభ అవధాని శంకర్ శర్మ వేద పండితులు ఎమ్మెల్యే దంపతులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, వేద మంత్రాలతో ఆశీర్వచన అందజేసినారు ఇట్టి కార్యక్రమంలో పదో డివిజన్ మాజీ కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు దేవాలయ కార్యకర్తలు నీలారపు రాజకుమార్ ఆకుతోట సంతోష్ సదానందం





కనుకుంట్ల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు

# కష్టానికి తగిన గుర్తింపు.. చరణ్ తేజకు అభినందనల వెల్లువ

## నరసరావుపేట పార్లమెంట్ జనసేన సమన్వయకర్తగా మండలనేని చరణ్ తేజ నియామకంపై ఆముదాల లీలాకిషోర్ హర్షం

**మన దునియా (ఉమ్మడి గుంటూరు జిల్లా)**

చిలకలూరిపేట: నరసరావుపేట పార్లమెంట్ జనసేన పార్టీ సమన్వయకర్తగా మండలనేని చరణ్ తేజ నియమితులైన సందర్భంగా చిలకలూరిపేట మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఆముదాల లీలాకిషోర్ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. చరణ్ తేజకు లభించిన ఈ బాధ్యత ఆయన కష్టానికి, పార్టీ పట్ల అంకితభావానికి దక్కిన గుర్తింపు అని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆముదాల లీలాకిషోర్ మాట్లాడుతూ.. "కష్టానికి పట్టాభిషేకం చేసిన జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మండలనేని చరణ్ తేజకు నరసరావుపేట పార్లమెంట్ స్థాయిలో కీలక బాధ్యతలు అప్పగించడం ఎంతో సంతోషకరం. యువ నాయకుడిగా చరణ్ తేజ నిరంతరం ప్రజల్లో ఉంటూ, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ, జనసేన బలోపేతానికి తన వంతు కృషి చేస్తున్నారు" అని అన్నారు. చరణ్ తేజకు అప్పగించిన ఈ బాధ్యత ఆయనపై పార్టీ నాయకత్వానికి ఉన్న నమ్మకాన్ని



# టైగర్ జోన్ కోర్, బఫర్ జోన్ల మ్యాపులు వెంటనే విడుదల చేయాలి

## ఆంక్షల పేరుతో ఆదివాసీలు, రైతుల జీవనోపాధిని దెబ్బతీయొద్దు ప్రభుత్వాన్ని హెచ్చరించిన సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు పూసం సచిన్

**ఖానాపూర్ ఆర్సి మన దునియా;జన్నారం,అక్టోబర్ 11:**

కవ్వాల్ టైగర్ జోన్ పరిధిలోని కోర్, బఫర్ జోన్ల మ్యాపులను వెంటనే విడుదల చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు పూసం సచిన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టైగర్ జోన్ పేరుతో ఆదివాసీలు, రైతులు, వ్యవసాయ కూలీలు, వివిధ కులవృత్తుల వారిపై ఆంక్షలు విధిస్తూ వారి జీవనోపాధిని దెబ్బతీస్తున్నారని విమర్శించారు. ఆదివారం జన్నారం మండలంలో బోడెంకి చందు అధ్యక్షతన నిర్వహించిన సీపీఎం ఉమ్మడి జిల్లా ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పూసం సచిన్ మాట్లాడుతూ.. అటవీ ప్రాంతాలపై ఆధారపడి జీవిస్తున్న ఆదివాసీలు, రైతులు, కూలీలను టైగర్ జోన్ ఆంక్షల పేరుతో తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, నూతన రహదారుల ఏర్పాటు, గ్రామపంచాయతీల అభివృద్ధి పనులకు ఆటంకాలు కలుగుతున్నాయని పేర్కొన్నారు. తరతరాలుగా అడవుల నుంచి అటవీ ఉత్పత్తులను సేకరించుకొని జీవించే ప్రజలను అడ్డుకోవడం, వారిపై కేసులు నమోదు చేయడం, దాడులకు పాల్పడటం సరికాదన్నారు.



**అటవీ హక్కులను కాపాడాలి**

అడవులపై ఆధారపడి జీవిస్తున్న ఆదివాసీలు, రైతులు, గొర్రెలు, పశువుల కాపరులు, మేదరి తదితర కులవృత్తుల ప్రజల హక్కులను ప్రభుత్వం కాపాడాలని సచిన్ కోరారు. టైగర్ జోన్‌లో కోర్, బఫర్ ప్రాంతాల పరిధిని స్పష్టంగా తెలియజేసే మ్యాపులను బహిర్గతం చేయాలని, అనుభవదారులైన ఆదివాసులపై అటవీ ఆంక్షలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అటవీ ఉత్పత్తుల సేకరణపై ఆంక్షలను ఎత్తివేసి, ప్రజల జీవనోపాధికి భరోసా కల్పించాలని కోరారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే ఆదివాసీలు, రైతులు, వ్యవసాయ కూలీలు, వివిధ కులవృత్తుల వారిని ఐక్యం చేసి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా సీపీఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ప్రజల హక్కుల పరిరక్షణ కోసం అన్ని సామాజిక వర్గాలు ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఎం నాయకులు కనికారపు అశోక్, దుర్గం నూతనకుమార్, బొజ్జ ఆశన్న, కె.లింగన్న, దుంపల రంజిత్‌కుమార్, సిడం శంబు, జయక్క, సోనీ, రాజేశ్వరి, బుచ్చన్న, తిరుపతి, రాజలింగు, రవి తదితరులు పాల్గొన్నారు.

# చిత్రలేఖన పోటీల్లో రాష్ట్రస్థాయి ప్రథమ బహుమతి

## విద్యార్థిని షేక్ అప్సర్‌కు మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు అభినందనలు

**మన దునియా (ఉమ్మడి గుంటూరు జిల్లా)**

చిలకలూరిపేట విద్యార్థిని రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటడం పట్టణానికే గర్వకారణమని మాజీ మంత్రి, చిలకలూరిపేట శాసనసభ్యులు పత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. విజయవాడలో నిన్న నిర్వహించిన రాష్ట్రస్థాయి చిత్రలేఖన పోటీల్లో చిలకలూరిపేటకు చెందిన ఘా=ఖవీ స్కూల్ విద్యార్థిని షేక్ అప్సర్ ప్రథమ బహుమతి సాధించి అద్భుత ప్రతిభ కనబరిచింది. ఈ సందర్భంగా విజయం సాధించిన విద్యార్థినిని మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు తన నివాసానికి ఆహ్వానించి, ఆప్యాయంగా మాట్లాడి అభినందించారు. అనంతరం విద్యార్థినిని ఘనంగా సన్మానించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తే వారు మరింత ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు. చదువుతో పాటు చిత్రలేఖనం, క్రీడలు, ఇతర సృజనాత్మక రంగాల్లోనూ విద్యార్థులు తమ ప్రతిభను నిరూపించుకోవాలని ఆకాంక్షించారు. గెలుపు అనేది కేవలం బహుమతితో ముగిసిపోకుండా, భవిష్యత్తులో మరిన్ని లక్ష్యాలను చేరుకోవడా



# సదాశివనగర్ సర్కిల్ కార్యాలయంలో దుర్గామాత విగ్రహాల ఉత్సవాల నిర్వహణపై శాంతి కమిటీ సమావేశం నిర్వహించిన సదాశివ నగర్ సిఐ వీరయ్య

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా సదాశివనగర్ సర్కిల్ కార్యాలయంలో ఈరోజు దుర్గామాత విగ్రహాల ఉత్సవాల నిర్వహణకు సంబంధించి శాంతి కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో సదాశివనగర్ సీఐ వీరయ్య తో పాటు సదాశివ నగర్ ఎస్సై పుష్ప రాజ్ దుర్గామాత విగ్రహాల నిర్వాహకులు, గ్రామ పూజారులు మరియు వివిధ హిందూ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుర్గామాత ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని, గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అందరూ సహకరించాలని సూచించడం జరిగింది. పండుగల సమయంలో ప్రజల మధ్య ఐక్యత, సోదరభావం మరియు మతసామరస్యాన్ని కాపాడుకోవాలని కోరారు. ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా నిర్వహించేందుకు నిర్వాహకులు, గ్రామ పెద్దలు మరియు సంబంధిత సంఘాల ప్రతినిధులు పోలీసులకు సహకరించాలని సూచించారు.




# సోషల్ మీడియాలో వచ్చే సమాచారాన్ని నమ్మే ముందు నిజానిజాలు ధృవీకరించుకోవాలి

## జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్

**మన దునియా,భూపాలపల్లి:అక్టోబర్ 11**

సోషల్ మీడియాలో కనిపించే ప్రతి సమాచారం నిజం కాదని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ సూచించారు. ఎడిట్ చేసిన వీడియోలు, నకిలీ స్క్రీన్‌షాట్‌లు, డీప్‌ఫేక్‌లు, తప్పుడు వార్తల ద్వారా ప్రజలను తప్పుదారి పట్టించే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఆన్‌లైన్‌లో వచ్చే సమాచారాన్ని చూసిన వెంటనే నమ్మడం లేదా ఇతరులకు షేర్ చేయడం చేయకూడదని, ముందుగా దాని విశ్వసనీయతను పరిశీలించి, అధికారిక సమాచార వనరుల ద్వారా నిజానిజాలను ధృవీకరించుకోవాలని సూచించారు. ముఖ్యంగా సంచలనాత్మక పోస్టులు, భయాందోళనలు కలిగించే సందేశాలు, అనుమానాస్పద లింక్‌ల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. తప్పుడు సమాచారాన్ని షేర్ చేయడం వల్ల ప్రజల్లో అపోహలు, అనవసర భయాందోళనలు ఏర్పడే ప్రమాదం ఉందని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా సోషల్ మీడియాను వినియోగించాలని ఎస్పీ పేర్కొన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉంటూ, అనుమానాస్పద కార్యకలాపాలు గుర్తించినప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు.



# ఘనంగా 'ఫ్యామిలీ డే - ఆట పాట' కార్యక్రమం

**మన దునియా, అక్టోబర్ 11,మంచిర్యాల జిల్లా**

మందమర్రి ఏరియా సిఈఆర్ (సి ఈ ఆర్) క్లబ్‌లో ఈ నెల 14వ తేదీ (బుధవారం) సాయంత్రం 6:00 గంటల నుండి సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో 'ఫ్యామిలీ డే – ఆట పాట' వినోదాత్మక కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించనున్నట్లు ఏరియా డిజిఎం (పర్సనల్) సిహెచ్. అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు.?ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ, సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు ఎన్. శ్రీవాణి రాధాకృష్ణ విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించనున్నారు.?సింగరేణి కార్మికులు, ఉద్యోగుల కుటుంబాలలో ఉత్సాహాన్ని, ఆనందాన్ని నింపేందుకు రూపొందించిన ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణలుగా పలు పోటీలు నిర్వహించనున్నారు:?మహిళలకు ఆటల పోటీలు: సందడి నింపే వివిధ రకాల క్రీడలు.?ఆకట్టుకునే గ్రూప్ డాన్సులు: సాంస్కృతిక ప్రతిభను చాటేలా గ్రూప్ డ్యాన్స్ పోటీలు (గరిష్టంగా 8 మంది సభ్యులతో).?ఉత్తమ బతుకమ్మలకు బహుమతులు: సంస్కృతీ సాంప్రదాయాలు ఉట్టిపడేలా చక్కగా పేర్చిన ఉత్తమ బతుకమ్మలకు ఆకర్షణీయమైన బహుమతుల ప్రదానం. ?కార్మికులు, ఉద్యోగులు తమ కుటుంబ సభ్యులతో కలిసి పెద్ద సంఖ్యలో తరలివచ్చి, వివిధ పోటీలలో పాల్గొని ఈ 'ఫ్యామిలీ డే' వేడుకలను దిగ్విజయం చేయాలని, మందమర్రి ఏరియా ప్రజలందరూ ఈ వేడుకల్లో భాగస్వాములు కావాలని డిజిఎం (పర్సనల్) సిహెచ్. అశోక్ కోరారు.

మన దునియా
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం
సోమవారం
అక్టోబర్ 12, 2026

# గజ్వేల్ తహాశీల్దార్ స్వామి సస్పెండ్.



**మన దునియా,సిద్దిపేట జిల్లా,**

**గజ్వేల్:అక్టోబర్ 11**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ తహాశీల్దార్ స్వామిని సస్పెండ్ చేస్తూ కలెక్టర్ హైమావతి ఉత్తర్వులు జారీ..శనివారం ఓ రైతును ఉద్దేశించి తహాశీల్దారు చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో స్పందించిన ప్రభుత్వం కలెక్టర్కు ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. ఆ మేరకు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్.

# ఓఆర్ఆర్పై విద్యార్థుల స్టంట్లు.. ప్రాణాలతో చెలగాటం!

**నంబర్ ప్లేట్లు లేని కార్లు, బైకులతో ప్రమాదకర రేసింగ్‌లు**

**తృటిలో ప్రమాదం నుంచి తప్పించుకున్న ప్రయాణికుడు.. సోషల్ మీడియాలో వీడియోలు వైరల్**

**వరంగల్ పోలీస్ కమిషనర్ దృష్టి సారించాలి.. చర్యలు తీసుకోవాలని నగరవాసుల డిమాండ్**

**మన దునియా,హనుమకొండ: అక్టోబర్ 11**

నగర శివారులోని ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్)పై కొందరు విద్యార్థుల ప్రమాదకర విన్యాసాలు ప్రయాణికులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. హనుమకొండ జిల్లా హసన్‌పర్తిలోని ఓ ప్రైవేట్ యూనివర్సిటీకి చెందిన కొందరు విద్యార్థులు నంబర్ ప్లేట్లు లేని కార్లు, బైకులతో రేసింగ్‌లు, ప్రమాదకర స్టంట్లు చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఈ క్రమంలో ఓ వ్యక్తి తృటిలో ప్రమాదం నుంచి తప్పించుకున్న దృశ్యాలతో పాటు విద్యార్థులు స్టంట్లు చేస్తున్న వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. రహదారులపై ఇలాంటి విన్యాసాలు చేస్తే వాహనదారులే కాకుండా సామాన్య ప్రయాణికుల ప్రాణాలకూ ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని నగరవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వాహనదారులు హెచ్చరించినా కొందరు విద్యార్థుల తీరు మారడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. నంబర్ ప్లేట్లు లేని వాహనాలు రోడ్లపైకి ఎలా వస్తున్నాయి? ప్రమాదకర రేసింగ్‌లు జరుగుతున్నా పోలీసుల నిఘా ఏది? ప్రమాదం జరిగిన తర్వాతే స్పందిస్తారా? అంటూ ప్రశ్నిస్తున్నారు.

**సీపీ మేడమ్ దృష్టికి..**

వరంగల్ పోలీస్ కమిషనర్ ఈ వ్యవహారంపై ప్రత్యేక దృష్టి సారించాలని నగరవాసులు కోరుతున్నారు. ఓఆర్ఆర్పై నిఘా పెంచి, వైరల్ వీడియోల ఆధారంగా నిబంధనలు ఉల్లంఘించిన వారిని గుర్తించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. యువత సరదా ఇతరుల ప్రాణాలకు ముప్పుగా మారకుండా పోలీసులు కఠిన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.



## ధ్రువీకరణ పత్రం జారీ చేసినట్లు ఆరోపణలు

**ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి :**



రెవెన్యూ అధికారుల అండదండలతో 11 గుంటల భూమి పట్టా చేసుకున్న వైనం
విచారణ జరపకుండానే ధ్రువీకరణ పత్రం జారీ చేసినట్లు ఆరోపణలుబతికున్న వ్యక్తిని చనిపోయినట్లు ధ్రువీకరిస్తూ డెత్ సర్టిఫికెట్ జారీ చేసిన ఘటన కామారెడ్డి జిల్లా గాంధారిలో వెలుగుచూసింది. ఈ ధ్రువీకరణ పత్రాన్ని ఆధారంగా చేసుకుని ఓ మహిళ 11 గుంటల భూమిని తన పేరిట పట్టా చేసుకున్నట్లు ఆరోపణలు
వ్యక్తమవుతున్నాయి.ప్రభుత్వ కార్యాలయాల్లో డబ్బులు ఇస్తేనే పనులు జరుగుతున్నాయనే విమర్శలకు ఈ ఘటన అద్దం పడుతోంది. సంబంధిత వ్యక్తి జీవించి ఉన్నప్పటికీ, గ్రామపంచాయతీ అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరపకుండా, ఏకపక్షంగా నిర్ణయం తీసుకుని డెత్ సర్టిఫికెట్ జారీ చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి.ఈ ధ్రువీకరణ పత్రం ఆధారంగా 11 గుంటల భూమి మరో వ్యక్తి పేరిట పట్టా కావడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ వ్యవహారంలో గ్రామపంచాయతీ, రెవెన్యూ అధికారుల పాత్రపై సమగ్ర విచారణ జరిపి, వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

# దుర్గా మాత విగ్రహా ప్రతిష్టాపన మహోత్సవం లో జిఎం దంపతులు



**మన దునియా, అక్టోబర్ 11,మంచిర్యాల జిల్లా**

మందమర్రి పట్టణంలోని వెంకటేశ్వర ఆలయం ప్రాంగణం వద్ద దుర్గా మాత విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో భాగంగా పూజలో పాల్గొన్న సింగరేణి జీఎం రాధాకృష్ణ దంపతులు ఆలయ ప్రధాన అర్చకులు అనంత చారి  ఆహ్వానం మేరకు పూజా కార్యక్రమానికి పాల్గొన్నారు. పూజ కార్యక్రమానికి మందమర్రి పట్టణ అధ్యక్షులు మంద తిరుమల్ రెడ్డి,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సోతుకు సుదర్శన్,ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్  పైడిమల్ల నర్సింగ్,డిసిసి జనరల్ సెక్రెటరీ పుల్లూరి లక్ష్మణ్,మాజీ పీసీసీ సభ్యులు గుడ్ల రమేష్,ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు కనకం రాజు, మాజీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు సంఘీ సంతోష్,మాజీ ఎస్ సీ సెల్ పట్టణ అధ్యక్షులు నెరువట్ల శ్రీనివాస్,సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ.పాషా,పట్టణ ఉపాధ్యక్షులు రాచర్ల గణేష్,ఏడుకొల పవన్ కుమార్,ప్రధాన కార్యదర్శులు కొలిపాక సదానందం,రాకం సంతోష్,నాయకులు పానుగంటి లక్ష్మణ్,ఎండీ.చోటే మియా,గడ్డం శ్రీనివాస్,బత్తుల సతీష్,పెద్దిరాజు,మధుకర్, తిరుపతి,రాజమౌళి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శనిగారపు సాగర్,కార్యదర్శి బియ్యపు రవి కిరణ్,యువజన కాంగ్రెస్ నాయకులు మహంత్ అర్జున్,రాయబారపు కిరణ్,ముడారపు శేఖర్,ఎండీ.జావిద్ ఖాన్,కంది ప్రదీప్,మెరుగు సతీష్,గణేష్,సాజన్,తరుణ్,కళ్యాణ్ పాల్గొన్నారు.

# దుర్గమ్మ సన్నిధిలో మీడియాకు నో ఎంట్రీ!

**ఇన్‌ఫ్లుయెన్సర్లకు పెద్దపీట.. జర్నలిస్టులకు అడ్డంకులా?**

**ప్రజలకు సమాచారం చేరవేసే మీడియాపై ఈ వివక్ష ఎందుకు?**



**మన దునియా,విజయవాడ, అక్టోబర్ 11:**

విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన శ్రీ కనకదుర్గమ్మ సన్నిధిలో మీడియాకు ఎదురవుతున్న ఆంక్షలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారుతున్నాయి. అమ్మవారి దర్శనానికి వచ్చే లక్షలాది మంది భక్తులకు ఉత్సవాల విశేషాలు, అధికారుల ఏర్పాట్లు, భక్తుల సమస్యలను ప్రపంచానికి తెలియజేయాల్సిన మీడియాకు అవకాశం కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారా? మరోవైపు సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లకు ప్రాధాన్యత ఇస్తున్నారనే విమర్శలు వినిపిస్తుండటంతో అధికారుల తీరుపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**మీడియా లేకపోతే ప్రపంచానికి సమాచారం ఎలా చేరుతుంది?**

ప్రజాస్వామ్యంలో మీడియా పాత్ర ఎంతో కీలకం. ప్రభుత్వ కార్యక్రమాల నుంచి ప్రజా సమస్యల వరకు, ప్రకృతి వైపరీత్యాల నుంచి ప్రమాదాల వరకు, దేవాలయ ఉత్సవాల నుంచి భక్తులకు ఎదురయ్యే ఇబ్బందుల వరకు ప్రజలకు సమాచారాన్ని చేరవేసేది మీడియానే. అధికారుల పనితీరును ప్రజల ముందుంచేది, ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేది కూడా మీడియానే.ఒకవేళ మీడియానే లేకపోతే.. ప్రజలకు వాస్తవాలు ఎలా తెలుస్తాయి? అధికారుల ఏర్పాట్లలో లోపాలుంటే ఎవరు ప్రశ్నిస్తారు? భక్తులకు ఇబ్బందులు ఎదురైతే వాటిని ఎవరు వెలుగులోకి తీసుకొస్తారు? సామాన్యుల గొంతుకను ఎవరు వినిపిస్తారు? అనే ప్రశ్నలు సహజంగానే ఉత్పన్నమవుతున్నాయి.

**ఇన్‌ఫ్లుయెన్సర్లకు స్వాగతం.. జర్నలిస్టులకు ఆంక్షలా?**

సోషల్ మీడియా ప్రాధాన్యతను ఎవరూ కాదనలేరు. ఇన్‌ఫ్లుయెన్సర్లు కూడా సమాచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో తమ వంతు పాత్ర పోషిస్తున్నారు. అయితే, అదే సమయంలో ప్రజా ప్రయోజనాల కోసం పనిచేసే జర్నలిస్టులకు తగిన గుర్తింపు, వార్తా సేకరణకు అవసరమైన అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత అధికారులపై లేదా?భద్రత, రద్దీ నియంత్రణ పేరుతో ఆంక్షలు విధిస్తే.. అవి అందరికీ వర్తించేలా పారదర్శకంగా ఉండాలి. ఒక వర్గానికి ప్రాధాన్యత ఇచ్చి, మరో వర్గాన్ని పక్కనపెడుతున్నారనే భావన కలగకుండా అధికారులు వ్యవహరించాలి.

**అమ్మవారి ఉత్సవాలు ప్రజల పండుగ.. ప్రచారానికి మాత్రమే పరిమితం కాకూడదు!**

ఇంద్రకీలాద్రిపై జరిగే దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి ప్రతీక. ఈ ఉత్సవాల్లో భక్తుల సౌకర్యాలు, దర్శన ఏర్పాట్లు, క్యూలైన్ల పరిస్థితి, తాగునీరు, పారిశుధ్యం, భద్రత వంటి అంశాలను వెలుగులోకి తీసుకురావడం మీడియా బాధ్యత. అందుకు అవసరమైన మార్గదర్శకాలు రూపొందించి, మీడియా ప్రతినిధులకు సముచిత అవకాశం కల్పించడం అధికారుల బాధ్యత.మీడియా అనేది కేవలం కెమెరా ముందు కనిపించే వ్యక్తి కాదు.. ప్రజలకు, పాలకులకు మధ్య వారధి. వార్తను చూపించే తెర వెనుక ప్రజల పక్షాన నిలబడే బాధ్యత ఉంటుంది.

**అధికారులకు సూటి ప్రశ్నలు..**

దుర్గమ్మ సన్నిధిలో మీడియా వార్తా సేకరణకు స్పష్టమైన మార్గదర్శకాలు ఏమిటి? ఇన్‌ఫ్లుయెన్సర్లకు, జర్నలిస్టులకు వేర్వేరు నిబంధనలు ఉన్నాయా? ఉంటే వాటికి కారణాలేమిటి? భక్తుల సమస్యలను వెలుగులోకి తీసుకురావడానికి మీడియాకు ప్రత్యేక ఏర్పాట్లు ఎందుకు చేయకూడదు? ఈ ప్రశ్నలకు ఆలయ అధికారులు స్పష్టమైన సమాధానం చెప్పాలి. మీడియాను శత్రువుగా చూడకుండా, ప్రజలకు సమాచారాన్ని చేరవేసే భాగస్వామిగా గుర్తించాలి.

**చివరగా ఒక్కటే మాట..**

కెమెరాను ఆపవచ్చు.. మైకును పక్కన పెట్టించవచ్చు.. కానీ ప్రజలకు సమాచారం తెలుసుకోవాలనే హక్కును విస్మరించలేరు. మీడియా గొంతుక బలహీనపడితే నష్టపోయేది జర్నలిస్టులు మాత్రమే కాదు.. సమాచారం కోసం ఎదురుచూసే సామాన్య ప్రజలు కూడా.దుర్గమ్మ సన్నిధిలో భక్తి ఎంత ముఖ్యమో.. ప్రజలకు వాస్తవాలు చేరవేయడం కూడా అంతే ముఖ్యం. మీడియాకు గౌరవం ఇవ్వాలి.. నిబంధనలు ఉంటే పారదర్శకంగా అమలు చేయాలి.. ప్రజాస్వామ్య విలువలను కాపాడాలి.

మన దునియా
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం
సోమవారం
అక్టోబర్ 12, 2026

# వ్యాయామం, రన్నింగ్ ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలి - ఎస్ఐ గోపతి నరేష్






**మన దునియా, అక్టోబర్ 11,మంచిర్యాల జిల్లా**

ప్రతి ఒక్కరూ నిత్యజీవితంలో వ్యాయామం, రన్నింగ్, వాకింగ్‌ను తప్పనిసరిగా అలవాటు చేసుకోవాలని మందమర్రి పట్టణ ఎస్ఐ గోపతి నరేష్ అన్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఏసీసీ క్వారీలో జీటీఆర్ ఫౌండేషన్, అటవీశాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఫారెస్ట్ ట్రైల్ రన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ గోపతి నరేష్‌తో పాటు మందమర్రి రన్నర్స్ అసోసియేషన్ సభ్యులు ఉత్సాహంగా పరుగులు తీశారు. అనంతరం ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ, ఆరోగ్యకరమైన జీవితం కోసం ప్రతి ఒక్కరూ వ్యాయామం, రన్నింగ్, వాకింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ముఖ్యంగా యువత మారథాన్‌లలో పాల్గొనడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ప్రకృతిలో రన్నింగ్ చేయడం ఆహ్లాదకరం: గుడికందుల రమేష్ మందమర్రి రన్నర్స్ అసోసియేషన్ సభ్యుడు గుడికందుల రమేష్ మాట్లాడుతూ, ప్రకృతి ఒడిలో రన్నింగ్ చేయడం ఎంతో ఆహ్లాదకరమైన అనుభూతిని ఇస్తుందని అన్నారు. ఫారెస్ట్ ట్రైల్ రన్‌లో మందమర్రి రన్నర్స్ నుంచి 10 మంది సభ్యులు పాల్గొన్నట్లు తెలిపారు. భవిష్యత్తులో నిర్వహించే మారథాన్‌లలోనూ మందమర్రి రన్నర్స్ తరఫున సభ్యులకు మార్గదర్శకత్వం అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మందమర్రి రన్నర్స్ సభ్యులు ముడారపు అనిల్, రామంచ తిరుపతి, మ్యాజిక్ సాయి, శ్రీరాముల వెంకటేష్, డాక్టర్ రవి, గోపికృష్ణ, జక్కుల ప్రసాద్‌తో పాటు పలువురు సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఎండలు మండు వేసవిని తలపిస్తుండటంతో ప్రజలు అవస్థలకు గురవుతున్నారు

**మన దునియా,హైదరాబాద్:అక్టోబర్ 11**

పగటిపూట వాతావరణం నిప్పుల కొలిమిలా మారుతోంది. రాత్రి వేళల్లో ఉక్కపోతతో ప్రజలు అల్లాడుతున్నారు. గాలిలో తేమ శాతం పడిపోవడంతో వేడి తీవ్రత అధికంగా పెరిగింది. ఎండలు వేసవి గుర్తుచేస్తుండటం ఇప్పుడు ఆందోళనకరంగా మారింది. కొన్ని రోజులుగా ఖమ్మం, మహబూబ్‌నగర్ వంటి తదితర ప్రాంతాల్లో సాధారణం కన్నా రెండు నుంచి మూడు డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదవుతుండటం కలవరపాటుకు గురిచేస్తోంది. శుక్ర, శనివారాల్లో ఆదివారం తెలంగాణలోని పలు ప్రాంతాల్లో సాధారణం కన్నా మూడు డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గాలిలో తేమ శాతం 60 నుంచి 70 శాతం మధ్య నమోదు కావాల్సి ఉండగా కొన్నిచోట్ల 50 శాతం కంటే తక్కువగా ఉంటోంది. మైదాన ప్రాంతాలు ఎక్కువగా ఉన్న చోట గాలి కాలుష్యం వల్ల వేడి పెరుగుతున్నట్లు వాతావరణ నిపుణులు చెబుతున్నారు.

**గాలిలోని తేమ పడిపోవడం**

వేసవిలోనూ చల్లని వాతావరణం ఉండే హైదరాబాద్‌లో శుక్రవారం 49 శాతానికి గాలిలోని తేమ పడిపోవడం తీవ్రతకు అద్దం పడుతోంది. రామగుండంలో గాలిలో తేమ శాతం 42, హనుమకొండలో 49, మహబూబ్‌నగర్‌లో 51, నిజామాబాద్‌లో 45, నల్గొండలో 45 శాతం నమోదైంది. రానున్న మరో మూడు రోజుల్లో పెద్దపల్లి, ఖమ్మం, మంచిర్యాల, నల్గొండ, నాగర్‌కర్నూల్, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, నిర్మల్, సూర్యాపేట, భద్రాద్రి కొత్తగూడెం, కుమురం భీం ఆసిఫాబాద్, ములుగు, నారాయణపేట, జోగులాంబ గద్వాల, జగిత్యాల, వనపర్తి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో సాధారణం కన్నా అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. ఈ జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. మరోవైపు నైరుతి రుతుపవనాలు ఒకట్రెండు రోజుల్లో తెలంగాణపై నుంచి పూర్తిగా నిష్క్రమించడం గమనార్హం.



# మహిళలకు పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

ప్రజాపాలానాపై నమ్మకం కలిగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు

10 సంవత్సరాలలో బిఆరెస్ చేయని పనులు 3 సంవత్సరాలలో చేసి చూపించాము

కాళేశ్వరం కమీషన్ ల కోసం రాష్ట్రం ఖజానా దోచుకున్న కెసిఆర్ కుటుంబం

సిద్ధిపేటలో భూదంధాలు భూమి కబ్జాలకు కెరాఫ్ గా మారిన బిఆరెస్

మరో 10 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీనీ ప్రజలు ఆశీర్వదించాలి

సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్ గారు



**మన దునియా,సిద్ధిపేట;అక్టోబర్ 11**

తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ పండుగ కానుకగా ఇందిరమ్మ చీరలను కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేస్తుంది అని కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మహిళలకు పెద్దపీట వేస్తున్నారు అని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్ గారు అన్నారు. సిద్ధిపేటలో 9వ వార్డులో బతుకమ్మ పండుగ సందర్భంగా వార్డులోని మహిళలకు సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్ గారు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్ గారు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ చేయడం సంతోషంగా ఉంది అని అన్నారు. మహిళల సంక్షేమం ఆర్థిక స్వావలంబన పేద కుటుంబాల అభ్యున్నతే లక్ష్యంగా తమ ప్రభుత్వం వివిధ పథకాలను అమలు చేస్తుంది అని అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నారు అని అన్నారు. 10 సంవత్సరాలలో బిఆరెస్ చేయని పనులు 3 సంవత్సరాలలో చేసి చూపించాము అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రజాపాలానాపై నమ్మకం కలిగించారు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మహిళల కోసం మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అర్హులైన కుటుంబాలకు రూ.500కే వంట గ్యాస్ సిలిండర్ గృహజ్యోతి పథకం కింద నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు రేషన్ కార్డులు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం అని అన్నారు. వీటితోపాటు ఇందిరమ్మ ఇండ్లు చేయూత పథకం ద్వారా ఆరోగ్య బీమా వంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నాం అని అన్నారు. కాళేశ్వరం కమీషన్ ల కోసం రాష్ట్రం ఖజానా దోచుకున్న కెసిఆర్ కుటుంబం లక్షల కోట్లు రూపాయలు అవినీతి చేసింది అని ఆరోపించారు. సిద్ధిపేటలో భూదంధాలు భూమి కబ్జాలకు కెరాఫ్ గా బిఆరెస్ నాయకులు మారారు అని అన్నారు. అన్ని వర్గాలు అభివృద్ధి చెందాలి అని అంటే మరో 10 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీనీ ప్రజలు ఆశీర్వదించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గయాజుద్దీన్ విజయ డానియల్ సాయి అజ్మత్. నజ్జు తదితరులు పాల్గొన్నారు

# సీనియర్ కబడ్డీ క్రీడాకారుల ఎంపిక

**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( మన దునియా**

జనగామ పట్టణంలోని ప్రెస్టేన్ కళాశాల గ్రౌండ్ లో ఈ నెల 14న సీనియర్ కబడ్డీ పురుషులు, మహిళల క్రీడాకారుల ఎంపిక జరుగుతుందని జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు వై.కుమార్ గౌడ్, ప్రధానకార్యదర్శి తోటకూరి గట్టయ్య, కోశాధికారి ఉప్పలయ్య తెలిపారు. మండల కేంద్రంలో ఆదివారం వారు మాట్లాడుతూ జనగామలో ఎంపికయిన సీనియర్ కబడ్డీ పురుషులు, మహిళల క్రీడాకారుల జట్లు సత్తుపల్లిలో జరిగే 73వ తెలంగాణ అం తర్ జిల్లాల టోర్నమెంట్లో పాల్గొంటాయని అన్నారు. క్రీడాకారులు 14న (బుధవారం) ఉదయం 9 గంటల లోపు ప్రెస్టేన్ గ్రౌండ్ లో ఉండాలని, పురుషులు 85 కిలోలు, 75 కిలోల లోపు బరువు ఉండాలని తెలిపారు. ఇతర వివరాలకు 9010255898, 9963863436 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

# నేడు "రైతు నేస్తం "వీడియో కాన్ఫరెన్స్ ప్రసంగం

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/ మన దునియా**

ఎలినోవో వాతావరణ పరిస్థితులు, రాబోయే యాసంగి పంటల సాగు ప్రణాళిక, తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులపై సోమవారం వీడియో కాన్ఫరెన్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేరుగా వివరించన ఉన్నారని మండల వ్యవసాయాధికారి అక్కిరెడ్డి కరుణాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ మం డల కేంద్రంలోని రైతు వేదిక భవనం, మాధారం, కంచనపల్లి రైతు వేదిక భవనాలలో సోమవారం ఉదయం 10.30 గంటలకు జరిగే ముఖ్యమంత్రి ప్రసంగించే వీడియో కాన్ఫరెన్సుకు సర్పంచ్లతో పాటు రైతులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు

# పెళ్లి పేరిట నమ్మించి మోసం.. ఖైరతాబాద్ డీఐపై కేసు నమోదు

**మన దునియా,హైదరాబాద్ అక్టోబర్ 11 డెస్క్:**

హైదరాబాద్‌లో రక్షణగా నిలవాల్సిన ఓ పోలీసు అధికారే ఘాతుకానికి పాల్పడిన ఘటన వెలుగుచూసింది. హైదరాబాద్‌లో రక్షణగా నిలవాల్సిన ఓ పోలీసు అధికారే ఘాతుకానికి పాల్పడిన ఘటన వెలుగుచూసింది. ఖైరతాబాద్ పోలీస్ స్టేషన్‌లో డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్‌గా డి ఐ పనిచేస్తున్న బాలస్వామి తనను పెళ్లి చేసుకుంటానని నమ్మించి, శారీరకంగా, మానసికంగా మోసం చేశాడంటూ ఓ మహిళ పోలీసులను ఆశ్రయించింది. బాధితురాలి ఫిర్యాదుతో సైదాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్ట్ చేశారు.

**హైదరాబాద్ పోలీస్ ఇన్స్పెక్టర్ కేసు। నమ్మించి మోసం..**

బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. 2016లో ఆమెకు ఇన్‌స్పెక్టర్ బాలస్వామితో పరిచయం ఏర్పడింది. 2017 నుంచి పెళ్లి చేసుకుంటానని నమ్మబలికి ఆమెతో శారీరక సంబంధం కొనసాగించాడు. 2021లో తన భర్త చనిపోయిన తర్వాత కూడా అతడిని నమ్మి బంధాన్ని ముందుకు తీసుకెళ్లానని బాధితురాలు పేర్కొంది. అయితే 2024లో బాలస్వామికి అప్పటికే భార్యాపిల్లలు ఉన్నారనే విషయం ఆమెకు తెలిసింది. దీనిపై అతడిని నిలదీయగా.. తనకు పెళ్లి చేసుకునే ఉద్దేశం లేదని స్పష్టం చేశాడు.

**హైదరాబాద్ పోలీస్ ఇన్స్పెక్టర్ కేసు రిమాండ్‌కు తరలింపు..**

2025 జనవరి నుంచి తనను పూర్తిగా దూరం పెట్టడంతో పాటు లైంగికంగా





వాడుకుని మోసం చేశాడని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. ఈ క్రమంలో తీవ్ర మానసిక ఒత్తిడికి గురై చికిత్స కూడా తీసుకుంటున్నట్లు తెలిపింది. న్యాయం చేయాలంటూ ఆమె సైదాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన పోలీసులు బాలస్వామిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

# మంథనిలో కార్మికుల తీర్పు.. సింగరేణిలో టీబీజీకేఎస్ గెలుపు తథ్యం

- టీబీజీకేఎస్ కేంద్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఈసంపల్లి రమేష్

**రామగిరి, పెద్దపల్లి జిల్లా, అక్టోబర్ 11 మన దునియా**



మంథని నియోజకవర్గంలో ఇటీవల జరిగిన ఆటో డ్రైవర్ల యూనియన్, ఆర్టీసీ కార్మిక సంఘ ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపరిచిన ప్యానళ్లు విజయం సాధించడం సింగరేణి గుర్తింపు కార్మిక సంఘ ఎన్నికల్లోనూ ప్రభావం చూపుతుందని టీబీజీకేఎస్ కేంద్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఈసంపల్లి రమేష్ అన్నారు. మంథనిలో కార్మికులు ఇచ్చిన తీర్పు ప్రభుత్వ కార్మిక సంఘానికి గుణపాఠమని పేర్కొన్నారు. సింగరేణిలో ఆర్‌జీ-1, ఆర్‌జీ-2, ఆర్‌జీ-3, ఏపీఏ ప్రాంతాల్లో కార్మికులు టీబీజీకేఎస్‌కు మద్దతుగా నిలిచేందుకు సిద్ధంగా ఉన్నారని, రానున్న గుర్తింపు సంఘ ఎన్నికల్లో తమ సంఘం విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్మికులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని, లాభాల వాటా, మెడికల్ బోర్డులు, కాంట్రాక్ట్ కార్మికుల క్రమబద్ధీకరణ, సొంత ఇంటి స్థలం, పెర్క్స్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆటో యూనియన్ అధ్యక్షుడిగా ఎన్నికైన గడిపెల్లి శ్రీనివాస్, ఆర్టీసీ ఎన్నికల్లో విజయం సాధించిన కేకే రెడ్డి ప్యానల్ సభ్యులకు ఈసంపల్లి రమేష్ అభినందనలు తెలిపారు.

# కామారెడ్డి జిల్లాలో ట్రాన్స్‌ఫార్మర్ చోరీ ముఠా అరెస్ట్ - 19 కేసుల్లో ప్రమేయం

## బిచ్కుందలో అంతరాష్ట్ర దొంగ సత్నామ్ సింగ్ పట్టివేత

**ఉమ్మడి,నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధిలి:**

కామారెడ్డి జిల్లా.బిచ్కుందలో ట్రాన్స్ ఫార్మర్ చోరీ కేసులో పోలీసులు మరో అంతరాష్ట్ర నిందితుడిని అరెస్ట్ చేశారు. బావమరిది షంషేర్ సింగ్తో కలిసి కామారెడ్డి జిల్లాలో వరుస చోరీలకు పాల్పడినట్లు తేలింది.జిల్లా ఎస్పీ ఎం.రాజేష్ చంద్ర ఆదేశాలతో బాన్సువాడ డీఎస్పీ పి.విఠల్ రెడ్డి పర్యవేక్షణలో బిచ్కుంద సీఐ రవికుమార్, సీసీఎస్ సీఐ సంతోష్ గౌడ్, బిచ్కుంద ఎస్సై రాజు ఆధ్వర్యంలో మూడు ప్రత్యేక బృందాలు దర్యాప్తు చేపట్టాయి.గోపన్పల్లి శివారులోని ప్రభుత్వ ఐటీఐ కళాశాల ఆవరణలోని ట్రాన్స్ ఫార్మర్ను ధ్వంసం చేసి రాగి తీగలు, బుష్ రాడ్లు, ఆయిల్ దొంగిలించిన ఘటనపై ఏఈ సోలేటి పవన్ కుమార్ ఫిర్యాదుతో కేసు నమోదైంది.దర్యాప్తులో భాగంగా 11.10.2026 మధ్యాహ్నం 1 గంటకు ఫట్లపూర్ శివారులోని రాజస్థాన్ ధాబా సమీపంలో గస్తీలో ఉన్న బిచ్కుంద ఎస్సై సిబ్బంది అనుమానాస్పదంగా హోండా యునికార్న్ (వీస 22 దీజీ 7881)పై వెళ్తున్న వ్యక్తిని పట్టుకున్నారు. అతడు మహారాష్ట్ర పర్భాని జిల్లా జరి ప్రాంతం భయ్ గల్లీకి చెందిన సత్నామ్ సింగ్ చందూ సింగ్ బావరి (39)గా తేలింది.

**విచారణలో వెలుగులోకి వచ్చిన విషయాలు:**

సత్నామ్ సింగ్ తన బావమరిది తక్ షంషేర్ సింగ్తో కలిసి జాతీయ రహదారుల పక్కన ఉన్న వ్యవసాయ పొలాల్లోని ట్రాన్స్ ఫార్మర్లను టార్గెట్ చేశాడు.మొత్తం 19 ట్రాన్స్ఫార్మర్ చోరీ కేసుల్లో ప్రమేయం ఉన్నట్లు గుర్తింపు.షంషేర్ సింగ్ను భిక్నూర్ పోలీసులు 10.10.2026న అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించారు.

**చోరీ విధానం**

సెల్ఫోన్లు స్విచ్ ఆఫ్ చేసి, సైకిల్ ట్యూబ్లో రంపపు బ్లేడ్ను పొడవాటి కర్రకు కట్టి, విద్యుత్ సరఫరా నిలిపివేసి ట్రాన్స్ ఫార్మర్లను కిందకు దించి, స్పానర్లు, కట్టర్లతో రాగి కాయిల్స్ చోరీ చేసేవారు.నిందితుడి వద్ద నుంచి ద్విచక్ర వాహనం, వివో 39 5+ మొబైల్, టార్చ్, స్క్రూడ్రైవర్, కట్టర్, ప్లయర్, సుత్తి, ఇనుప రాడ్, రాగి కాయిల్స్ స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన బిచ్కుంద సీఐ రవికుమార్, సీసీఎస్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్, ఎస్సై గుండెల రాజు, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, ఐటి కోర్ టీమ్ హెడ్ కానిస్టేబుల్ గణపతి, కానిస్టేబుళ్లు శ్రీనివాస్, లక్ష్మీకాంత్, మోహన్లను ఎస్పీ అభినందించారు.





# రైతులు సబ్ స్టేషన్ ను ముట్టడించారు.

## అప్రకటిత విద్యుత్ కోతలపై రైతుల ఆందోళన

## రైతులు ధర్నా:

**నిజామాబాద్ జిల్లా మన దునియా: ప్రతినిధి: మాక్లూర్,**

నిజామాబాద్ జిల్లా అప్రకటిత విద్యుత్ కోతలకు నిరసనగా అడవి మామిడిపల్లి గ్రామంలో రైతులు సబ్ స్టేషన్ ను ముట్టడించారు.ఆదివారం నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గం. మాక్లూర్, మండలం అడవి మామిడిపల్లిలో పంటలకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. రైతుల ఆందోళనతో ట్రాఫిక్ జాం కావడంతో పోలీసులు వారిని అరెస్టు చేశారు. రైతుల అరెస్టును ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. అరెస్ట్ చేసిన రైతులను వెంటనే విడుదల చేయాలని, రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. రైతుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



# బాలా త్రిపుర సుందరి దేవిగా అమ్మవారి దర్శనం

## శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

**కామారెడ్డి జిల్లా మన దునియా**

ఉమ్మడి కామారెడ్డి జిల్లా,నిజాంసాగర్ మండలంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం నిజాంసాగర్, అక్టోబర్ 11: ఉమ్మడి నిజాంసాగర్ మండలంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా ప్రారంభమయ్యాయి. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొలిరోజు అమ్మవారు బాలా త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిజాంసాగర్ మండలంలోని గోర్గల్ గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మాజీ ఎంపీపీ పట్లోళ్ల జ్యోతి, మాజీ సీడీసీ చైర్మన్ దుర్గారెడ్డి, గ్రామ సర్పంచ్ లక్ష్మి అమ్మవారిని





దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.తొలిరోజు నుంచే ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించడంతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. తొమ్మిది రోజులపాటు అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి పూజలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. శరన్నవరాత్రి ఉత్సవాలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రెచ్చిపోతున్న ఏటీఎం దొంగలు.. రూ.లక్షల్లో నగదు క్షణాల్లో మాయం

### భారీ దొంగతనం పోలీసులకు సవాల్ విసురుతున్న దొంగలు :

### ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఏటీఎం దొంగల ఆగడాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి.

**ఉమ్మడి: నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి :**



ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఏటీఎం దొంగల ఆగడాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. జిల్లా సరిహద్దులు కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాలకు ఆనుకుని ఉండటంతో ఇతర రాష్ట్రాలకు చెందిన ముఠాలు సులభంగా వచ్చి చోరీలకు పాల్పడి పరారవుతున్నాయి. గత ఏడాది కాలంగా జిల్లాలో నమోదైన చోరీలను పరిశీలిస్తే ఇదే అర్థమవుతోంది.

**ఎటిఎం నిఘా కరువైందా..?**

దొంగలు వినూత్న రీతిలో చోరీలు చేస్తున్నారు. గ్యాస్ కట్టర్ ఉపయోగిస్తూ డబ్బులు రాకపోతే ఏకంగా మిషన్లనే ఎత్తుకెళ్తున్నారు. గత రెండేళ్లలో జరుగుతున్న ఘటనలో రూ.లక్షల్లో దుండగులు కొల్లగొట్టిన ఘటనలు ఉన్నాయి. వరుస ఘటనలతో ఏటీఎంల వద్ద నిఘాపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**ఎటిఎం గ్యాస్ కట్టర్ సాయంతో..**

దొంగలు ఇప్పుడు కొత్త పంథాను ఎంచుకున్నారు. ఏటీఎం మిషన్?ను పగలగొట్టేందుకు గ్యాస్ కట్టర్లను వాడుతున్నారు. గతేడాది జనవరి 12న బిచ్కుంద మండల కేంద్రంలో తెల్లవారుజామున వచ్చిన నలుగురు దుండగులు ఏటీఎం కేంద్రంలోకి చొరబడి ఏకంగా రూ.3.95 లక్షల నగదుతో సహా ఏటీఎం మిషన్?నే వాహనంలో ఎత్తుకెళ్లారు. అదే రోజు పిట్లం మండల కేంద్రంలోని ఎస్బీఐ ఏటీఎంలో మరో ముఠా చోరీకి పాల్పడింది. ఏటీఎం లోపల ఉన్న సీసీటీవీ కెమెరాపై స్ప్రే కొట్టి, గ్యాస్ కట్టర్?తో ఏటీఎంను కట్ చేసి రూ.17 లక్షలు దోచుకెళ్లారు. తాజాగా గాంధారి మండల కేంద్రంలో శనివారం అర్ధరాత్రి 1.21 గంటలకు స్కార్పియో వాహనంలో వచ్చిన దుండగులు పోలీసుల కళ్లుగప్పేందుకు నైటీలు వేసుకుని వచ్చారు. గ్యాస్ కట్టర్?తో ఏటీఎంను కట్ చేసి అందులో నగదు ఉన్న బాక్సులను ఎత్తుకెళ్లారు.

**రూ. లక్షల్లో నగదు మాయం**

జిల్లాలో జరుగుతున్న ప్రతి చోరీ లక్షల్లోనే ఉంటోంది. గతేడాది డిసెంబర్ 27న నిజామాబాద్ నగరంలోని ఆర్యనగర్?లో దొంగలు బరితెగించారు. ఒకే రోజు.. కేవలం 20 నిమిషాల వ్యవధిలో ఎస్బీఐ, డీసీబీ బ్యాంకులకు చెందిన రెండు ఏటీఎంలను లక్ష్యంగా చేసుకున్నారు. ఈ రెండు చోట్ల కలిపి సుమారు రూ.40 లక్షల వరకు దోచుకెళ్లారు. ఈ ఘటనలో దొంగలు ఫేక్ నంబర్ ప్లేట్ ఉన్న కారులో వచ్చి, మాస్కులు ధరించి చోరీకి పాల్పడ్డారని పోలీసుల విచారణలో తేలింది.

**ఏటీఎం కార్డులు మార్చి నగదు అపహరణ**

పెద్ద మొత్తంలో దోపిడీలే కాకుండా, ఏటీఎం కేంద్రాల వద్దకు వచ్చే అమాయక ప్రజలను మోసం చేసి నగదు కాజేసే ఘటనలు కూడా పెరిగాయి. కామారెడ్డి పట్టణంలో డబ్బులు డ్రా చేసేందుకు వచ్చిన ఓ వ్యక్తికి సాయం చేసే నెపంతో అతని కార్డును మార్చి, అతని ఖాతా నుంచి రూ.40 వేలు కాజేశారు. ఇదే తరహాలో మాచారెడ్డి మండలంలో ఓ రైతు ఏటీఎంకు వెళ్లగా, అక్కడే మాటు వేసిన దుండగులు రైతు కార్డును కొట్టేసి, ఇతర ప్రాంతాల్లో నగదు డ్రా చేశారు. దీంతో బాధిత రైతు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. గతంలో కామారెడ్డిలోని యాక్సిస్ బ్యాంక్ ఏటీఎంలో రిపేర్ చేయడానికి వచ్చామని చెప్పి ఓ వ్యక్తి నుంచి రూ.50 వేలు కాజేసిన ఘటన కూడా ఉంది.

**కట్టడి చేయడంలో విఫలం..**

జిల్లాలో వరుస చోరీలు జరుగుతున్నా బ్యాంకర్లు, పోలీసులు కట్టడి చేయడంలో పూర్తిగా విఫలమవుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. జిల్లాలోని చాలా ఏటీఎం కేంద్రాల వద్ద సెక్యూరిటీ గార్డులు లేరు. ఉన్నా కూడా రాత్రి వేళల్లో ఉండటం లేదు. సీసీటీవీ కెమెరాలు చాలా చోట్ల పనిచేయడం లేదు. అలారం వ్యవస్థలు కూడా నిర్వీర్యంగా మారాయి. రాత్రి వేళల్లో పోలీసుల గస్తీ కూడా సరిగా లేకపోవడంతో దొంగలకు ఇది వరంగా మారిందన్న ప్రచారం సాగుతోంది. చోరీ జరిగిన తర్వాత హడావుడిగా క్లూస్ టీమ్?తో విచారణ చేసి చేతులు దులుపుకుంటున్నారే తప్ప, ముందస్తు చర్యలు తీసుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి

RNI Number
TELTEL/2023/85680
మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం
సోమవారం
అక్టోబర్ 12, 2026

# నైపుణ్య శిక్షణతో 112 మందికి ఉద్యోగాలు

## ఫాక్స్‌కాన్‌లో 87 మంది మహిళలకు అవకాశం..

## తొలి విడతలో 55 మంది హైదరాబాద్‌కు పయనం

**జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 11 పెద్దపల్లి జిల్లా**

**మన దునియా**

సింగరేణి ప్రభావిత ప్రాంతాల నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన సింగరేణి నైపుణ్యాభివృద్ధి కేంద్రం సత్ఫలితాలను అందిస్తోంది. రామగుండం-1 ఏరియాలోని సింగరేణి జీవీటీసీ నైపుణ్యాభివృద్ధి కేంద్రం ద్వారా తాజాగా 112 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వీరిలో 87 మంది మహిళలు హైదరాబాద్‌లోని ఫాక్స్‌కాన్ కంపెనీలో ఉద్యోగాలు పొందగా, మరో 25 మంది సౌర విద్యుత్ సాంకేతిక నిపుణులుగా ఎంపికయ్యారు. ఫాక్స్‌కాన్‌లో ఉద్యోగాలు సాధించిన మహిళల్లో తొలి విడతగా 55 మంది ఆదివారం గోదావరిఖని నుంచి హైదరాబాద్‌కు బయలుదేరారు.







### శిక్షణతో ఉపాధి అవకాశాలు

స్థానిక నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ అందించి ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క రెండేళ్ల క్రితం ఈ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. అప్పటి నుంచి మార్కెట్‌లో డిమాండ్ ఉన్న కోర్సుల్లో శిక్షణ అందిస్తూ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారు. ఇప్పటివరకు ఈ కేంద్రం ద్వారా 500 మందికి పైగా ఉపాధి అవకాశాలు లభించడం విశేషం.

### ఫాక్స్‌కాన్‌లో మహిళలకు అవకాశం

ఫాక్స్‌కాన్ కంపెనీ ఆధ్వర్యంలో గత వారం జీవీటీసీ నైపుణ్యాభివృద్ధి కేంద్రంలో మహిళా అభ్యర్థులకు ఉద్యోగ ఇంటర్వ్యూలు నిర్వహించారు. మొత్తం 127 మంది మహిళలు ఇంటర్వ్యూలకు హాజరుకాగా, వారిలో 87 మంది ఎంపికయ్యారు. హైదరాబాద్‌లోని కంపెనీ తయారీ కేంద్రంలో ఆపిల్ ఇయర్‌పాడ్స్, ఇతర ఎలక్ట్రానిక్ విడిభాగాల అసెంబ్లింగ్ విభాగాల్లో వీరు విధులు నిర్వర్తించనున్నారు. స్థానిక మహిళలకు పారిశ్రామిక రంగంలో లభించిన ఈ అవకాశాలు వారి ఆర్థిక స్వావలంబనకు దోహదపడనున్నాయి.

### సౌర విద్యుత్ రంగంలోనూ ఉద్యోగాలు

సౌర విద్యుత్ సాంకేతిక నిపుణుల కోర్సులో శిక్షణ పొందిన అభ్యర్థులకు నిర్వహించిన ఇంటర్వ్యూల్లో 25 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారని ఆర్జీ-1 ఏరియా జీఎం డి. లలిత్ కుమార్ తెలిపారు. మరో 27 మంది పురుష అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరుకాగా, వారిలో ఈ 25 మంది ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఎంపికైన వారు పది రోజుల్లో ఎల్ అండ్ ఎన్ కంపెనీలో ఉద్యోగాల్లో చేరనున్నట్లు వెల్లడించారు.

### నైపుణ్యాలే భవిష్యత్తుకు పునాది

సింగరేణి ప్రభావిత ప్రాంతాల యువతకు ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలను అందించి, వారిని ఉపాధి అవకాశాలతో అనుసంధానించేందుకు సంస్థ కృషి చేస్తోందని జీఎం డి. లలిత్ కుమార్ అన్నారు. శిక్షణను ఉద్యోగాలతో అనుసంధానించడం ద్వారా యువత తమ భవిష్యత్తును మెరుగుపరుచుకునే అవకాశం లభిస్తోందని తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో పనిచేస్తూ వృత్తిలో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీఎంకు ఎస్వో ఎస్.కె. చంద్రశేఖర్, ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, టాస్క్ మేనేజర్ డాక్టర్ కౌసల్య, ఎల్ అండ్ ఎన్ డైరెక్టర్ కౌశల్, ఫాక్స్‌కాన్ మానవ వనరుల విభాగం ప్రతినిధి ఆర్. శ్రీనివాస్, జీవీటీసీ మేనేజర్ మాధవరెడ్డి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శ్రవణ్ కుమార్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లో భక్తిశ్రద్ధలతో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

**జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 11 పెద్దపల్లి జిల్లా మన దునియా**



: ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. పూజా కమిటీ ఆధ్వర్యంలో షాపింగ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక మండపంలో దుర్గాదేవి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించడంతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. నవరాత్రి ఉత్సవాల ప్రారంభాన్ని పురస్కరించుకుని అమ్మవారికి భక్తులు భక్తిప్రపత్తులతో పూజలు సమర్పించారు. దుర్గాదేవి అనుగ్రహంతో ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురా రోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అమ్మవారి దర్శనం కోసం ఎన్టీపీసీ అధికారులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై పూజల్లో పాల్గొన్నారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని షాపింగ్ సెంటర్‌లో పూజా కమిటీ ఆధ్వర్యంలో చక్కటి ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మండపాన్ని అలంకరించి, పూజా కార్యక్రమాలు సజావుగా జరిగేలా చర్యలు చేపట్టారు. నవరాత్రుల సందర్భంగా రోజూ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించనుండటంతో టౌన్‌షిప్‌లో పండుగ వాతావరణం నెలకొంది. భక్తుల ఆధ్యాత్మిక భావనను చాటుతూ, ఐక్యతకు ప్రతీకగా నిలిచే ఈ ఉత్సవాలు ఎన్టీపీసీ కుటుంబ సభ్యుల్లో భక్తిభావాన్ని మరింత పెంపొందిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో గుర్తింపు యూనియన్ బి ఎం ఎస్ నాయకులు భాస్కర్ రెడ్డి సాగర్ రాజు సత్యనారాయణ రెడ్డి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నేడు ఎల్ నినో పై సీఎం ప్రసంగం ప్రత్యక్ష ప్రసారం సకాలంలో రైతులు హాజరు కావాలి - ఏవో భాస్కర్

**పెద్దపల్లి ఓదెల అక్టోబర్ 11.**

**మన దునియా**



ఎల్ నినో పై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు ఉదయం 10:00 గంటల నుండి రైతు వేదికలు ఓదెల , పోత్కపల్లి గుండ్లపల్లి రైతు వేదికల లో రాష్ట్రవ్యాప్తంగా రైతు నేస్తం కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు ప్రస్తుతం ఎల్ నినో పరిస్థితుల నేపథ్యంలో రానున్న రవి సీజన్ పంటల ప్రణాళిక పంటల వైవిధ్యకరణ అనువైన పంటల ఎంపిక సాగు మరియు యజమాన్యం పద్ధతులు రైతులకు అవగాహన కల్పించనున్నారు కావున రైతు సోదరులు తమకు సమీపంలో రైతు వేదికలకు ఉదయం 10.00 లకు రైతు వేదికకు చేరుకొని కార్యక్రమం విజయవంతం చేయాలని ఏవో భాస్కర్ కోరారు

# వినియోగదారుల ఆరోగ్యమే ప్రథమ ప్రాధాన్యం.

- నాణ్యమైన సురక్షితమైన బియ్యం ఉత్పత్తే లక్ష్యం..
- రైతులలకు అవగాహన సదస్సులో ముల్కనూర్ సహకార సంఘం అధ్యక్షుడు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి..

**హనుమకొండ జిల్లా / భీమదేవరపల్లి /అక్టోబర్ 11/ మన దునియా**




వినియోగదారులకు నాణ్యమైన, సురక్షితమైన బియ్యాన్ని అందించడమే తమ ప్రధాన లక్ష్యమని ముల్కనూర్ సహకార గ్రామీణ పరపతి మరియు మార్కెటింగ్ సంఘం అధ్యక్షుడు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి అన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతోపాటు వినియోగదారుల ఆరోగ్యానికి భరోసా కల్పించే విధంగా వ్యవసాయ ఉత్పత్తుల నాణ్యతను పెంపొందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. మండలంలోని ఆదివారం ముల్కనూర్ సహకార గ్రామీణ పరపతి మరియు మార్కెటింగ్ సంఘం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం సహకారంతో రైతులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. వరి సాగులో పురుగుమందుల అవశేషాల గరిష్ఠ పరిమితులు (ఎంఆర్ఎల్) చీడపీడల నివారణ సురక్షిత సస్యరక్షణ పద్ధతులు అంతర్జాతీయ నాణ్యతా ప్రమాణాలపై రైతులకు శాస్త్రీయ అవగాహన కల్పించారు.

### నాణ్యతతోనే అంతర్జాతీయ మార్కెట్లలో అవకాశాలు..

ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధనా సంస్థ (ఏఆర్ఐ) సంచాలకులు వరి ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ వై. చంద్ర మోహన్ మాట్లాడుతూ.. వరి పంటలో చీడపీడలు తెగుళ్ల నివారణకు శాస్త్రీయ పద్ధతులను అనుసరించాలని రైతులకు సూచించారు. పురుగుమందులను వ్యవసాయ నిపుణులు సిఫారసు చేసిన మోతాదులోనే వినియోగించాలని పంట కోతకు ముందు నిర్దేశించిన నిరీక్షణ కాలాన్ని తప్పనిసరిగా పాటించాలని వివరించారు. బియ్యంలో పురుగుమందుల అవశేషాలు నిర్దేశిత పరిమితులను మించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. నాణ్యమైన సురక్షితమైన ఆహార ఉత్పత్తులకే మార్కెట్లో ఆదరణ పెరుగుతోందని ముఖ్యంగా ఎగుమతి అవకాశాలను అందిపుచ్చుకోవాలంటే అంతర్జాతీయ నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యాన్ని ఉత్పత్తి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మార్కెట్ అవసరాలను ముందుగానే గుర్తించి. పంట సాగు దశ నుంచే రైతులకు శాస్త్రీయ అవగాహన కల్పించడం ముల్కనూర్ సహకార సంఘం ముందుచూపునకు నిదర్శనమని ప్రశంసించారు. కేవలం దిగుబడిని పెంచడమే కాకుండా ధాన్యం నాణ్యత వినియోగదారుల ఆరోగ్యానికి ప్రాధాన్యమివ్వడం అభినందనీయమన్నారు. సాధ్యమైనంత వరకు సేంద్రియ ప్రకృతికి అనుకూలమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించాలని రైతులకు సూచించారు.

### రైతుకు గిట్టుబాటు.. వినియోగదారుడికి భరోసా...

సంఘ అధ్యక్షుడు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ.. ముల్కనూర్ రైస్ నాణ్యతకు ప్రతీకగా నిలుస్తూ వినియోగదారుల ఆదరణ పొందుతోందన్నారు. ఈ నమ్మకాన్ని మరింత బలోపేతం చేస్తూ. తమ రైతులు పండించే ప్రతి ధాన్యపు గింజ నుంచి తయారయ్యే బియ్యం వినియోగదారుల ఆరోగ్యానికి సురక్షితంగా ఉండాలన్నదే తమ ప్రధాన సంకల్పమని స్పష్టం చేశారు.రైతు కేవలం పంటను పండించే వ్యక్తిగానే కాకుండా సమాజానికి ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించే అన్నదాతగా తన బాధ్యతను గుర్తించాలని ఆకాంక్షించారు. రైతుకు గిట్టుబాటు ధర లభించడంతోపాటు వినియోగదారుడికి నాణ్యమైన సురక్షితమైన ఆహారం అందినప్పుడే వ్యవసాయ రంగానికి నిజమైన ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు.రైతులు, వినియోగదారులు ఇద్దరూ ప్రయోజనం పొందే వ్యవస్థను నిర్మించడమే ముల్కనూర్ సహకార సంఘం లక్ష్యమని తెలిపారు. సాధారణంగా రైతులకు దిగుబడి పెంపు సాగు పద్ధతులపై అవగాహన కల్పిస్తారని అయితే తమ సంఘం మార్కెట్ అవసరాలు వినియోగదారుల అభిరుచులు ఎగుమతి ప్రమాణాలపై కూడా రైతులకు అవగాహన కల్పిస్తోందని వివరించారు. పంట పండించిన తర్వాత మార్కెట్ కోసం వెతకడం కంటే మార్కెట్ కోరుకునే నాణ్యతకు అనుగుణంగా ముందుగానే పంటను ఉత్పత్తి చేసే దిశగా రైతులు ఆలోచించాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం అవసరమైన శాస్త్రీయ పరిజ్ఞానం మార్కెట్ సమాచారం సాంకేతిక మార్గదర్శకత్వాన్ని రైతులకు అందించేందుకు సంఘం కృషి చేస్తుందని తెలిపారు. సహకార వ్యవస్థలో రైతుల సంక్షేమంతోపాటు వినియోగదారుల ప్రయోజనాలకు కూడా సమాన ప్రాధాన్యం ఉంటుందని పేర్కొన్నారు. నాణ్యత, ఆరోగ్యం, రైతుకు గిట్టుబాటు ఆదాయం అనే మూడు అంశాలను సమన్వయం చేస్తూ ముల్కనూర్ రైస్‌ను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

### రైతుల్లో సంతోషం.. సంఘం చొరవపై హర్షం..

పంట ఉత్పత్తి దశలోనే వినియోగదారుల ఆరోగ్యం పురుగుమందుల అవశేషాల నియంత్రణ ఎగుమతి ప్రమాణాలపై అవగాహన కల్పించడం ఎంతో ఉపయోగకరంగా ఉందని సభ్య రైతులు అభిప్రాయపడ్డారు. వ్యవసాయంలో శాస్త్రీయ పద్ధతులను అనుసరించడంతోపాటు మార్కెట్ అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన ధాన్యాన్ని ఉత్పత్తి చేసేందుకు ఈ సదస్సు దోహదపడుతుందని పేర్కొన్నారు. రైతుల అభివృద్ధితోపాటు వినియోగదారుల ఆరోగ్యానికి ప్రాధాన్యమిస్తూ ముల్కనూర్ సహకార సంఘం ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం తమకు ప్రోత్సాహాన్నిస్తోందని రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ జనరల్ మేనేజర్ ఎం. రాంరెడ్డి, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ సతీష్, వ్యవసాయ అధికారులు, సంఘ సిబ్బంది, సభ్య రైతులు పాల్గొన్నారు.

# ములకలపల్లి శివాలయంలో వైభవంగా శరన్నవరాత్రి వేడుకలు భక్తులకు ఆలయ కమిటీ ఆహ్వానం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి/అక్టోబర్ 11/ మన దునియా**

ములకలపల్లిలోని శ్రీ ఉమా పృథ్వీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా ప్రారంభమయ్యాయి. దసరా నవరాత్రులను పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరుగుతున్నాయి. ?ఆదివారం ఉదయం 7:30 గంటలకు మంగళతోరణాల కట్టడంతో పూజలు ప్రారంభమయ్యాయి. అనంతరం వేదమంత్రోచ్చారణల నడుమ కలశస్థాపన, అమ్మవారి విగ్రహ తాత్కాలిక ప్రతిష్ఠాపన కార్యక్రమాలను అర్చకులు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ నరాటి ప్రసాద్ మాట్లాడుతూ.. నవరాత్రుల సందర్భంగా నిత్యం జరిగే పూజల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి, కృపకు పాత్రులు కావాలని కోరారు. ?రెండో రోజు అటుకుల బతుకమ్మ వేడుకలు మరోవైపు తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకైన బతుకమ్మ సంబరాలు మండలంలో ఉత్సాహంగా సాగుతున్నాయి. శరన్నవరాత్రుల్లో భాగంగా రెండో రోజు ఆడపడుచులు అటుకుల బతుకమ్మను రంగురంగుల పూలతో తీర్చిదిద్ది భక్తిశ్రద్ధలతో గౌరమ్మను కొలిచారు. అమ్మవారికి అటుకులు, బెల్లం నైవేద్యంగా సమర్పించి ఆనందోత్సాహాలతో వేడుకలను జరుపుకున్నారు.



మన దునియా
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం
సోమవారం
అక్టోబర్ 12, 2026

# బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే: భూపాల్ రెడ్డి

**సంగారెడ్డి జిల్లా / తోర్నాల్ / అక్టోబర్ 11 / మన దునియా**

మనూర్ మండల కేంద్రమైన తోర్నాల్ గ్రామానికి చెందిన డొప్పా అంజిరెడ్డి తల్లి డొప్ప రుక్కమ్మ అనారో గ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న మా జీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి ఆదివారం కుటుం బ సభ్యులను కలిసి పరామర్శించారు. ఆమె మృతి ప ట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఆయన, కుటుంబ సభ్యుల కు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆర్. శివలింగప్ప, బిఆర్ఎస్ పార్టీ అధ్య క్షుడు దత్తరెడ్డి పాటిల్, పి.నిజానంద్ రెడ్డి పాటిల్,ఆర్. కాశీనాథ్, జి గుండ్రెడ్డి, జి. ఆనంద్ కుమార్, దానం జ్ఞాన్ రెడ్డి, ఎండి మాజీద్, ఎండి వహాబ్, ఎండిమినాజ్, ఎండి మతిన్, ఇట్టే జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి కార్మిక గర్జనకు కార్మికులు భారీగా తరలిరావాలి

## - కార్మిక సమస్యల పరిష్కారమే ప్రధాన డిమాండ్..

## - ఈనెల 14న గోదావరిఖనిలో సభ

**రామగిరి, పెద్దపల్లి జిల్లా, అక్టోబర్ 11 మన దునియా**

సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం, యాజమాన్యంపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు ఈ నెల 14న గోదావరిఖనిలో నిర్వహించనున్న సింగరేణి కార్మిక గర్జన కార్యక్రమానికి కార్మికులు, యువత భారీ సంఖ్యలో తరలిరావాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు పిలుపునిచ్చారు. గోదావరిఖనిలోని జీఎం ఆఫీస్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు తెలిపారు.

**- కార్మిక సమస్యల పరిష్కారమే లక్ష్యం**

సింగరేణిలో పేరుకుపోయిన కార్మిక సమస్యలను పరిష్కరించాలని నాయకులు డిమాండ్ చేశారు. 2025--26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సింగరేణి లాభాలను ప్రకటించి, కార్మికులకు చెల్లించాల్సిన లాభాల వాటాపై స్పష్టత ఇవ్వాలని కోరారు. ప్రతినెలా మెడికల్ బోర్డు నిర్వహించాలని, రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు 250 గజాల ఇంటి స్థలం కేటాయించడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న 300 డిపెండెంట్ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్మికులకు జరుగుతున్న అన్యాయాలను తొలగించి, వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని పేర్కొన్నారు.

**- కార్మికులంతా ఐక్యంగా తరలిరావాలి**

కార్మికుల హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న సింగరేణి కార్మిక గర్జనను విజయవంతం చేయాలని నాయకులు కోరారు. కార్మికులు, యువత ఐక్యంగా




పాల్గొని తమ డిమాండ్లను ప్రభుత్వం, యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఆర్జీ-3 వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి సాంబయ్యతో పాటు సెంట్రల్ కమిటీ నాయకులు దేవ శ్రీనివాస్, ఈసంపల్లి రమేష్, మాదారపు కేశవరావు, గట్టు శ్రీనివాస్, బ్రాంచ్ కమిటీ సభ్యుడు తిప్పారపు తేజ కుమార్, బ్రాంచ్ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీలు పొన్నం సదయ్య, బండి బాబురావు, డివిజన్ సోషల్ మీడియా ఇన్‌చార్జ్ వీరగోని సంతోష్ గౌడ్, ఓసీ-2 ఫిట్ సెక్రటరీలు వేముల రవిశంకర్ గౌడ్, చిప్ప సురేష్, ఓసీ-1 ఫిట్ సెక్రటరీలు జిట్టుకు శ్రీనివాస్, భోగం పూర్ణాకర్, ఎల్‌పీ ఫిట్ సెక్రటరీ వీవీ గౌడ్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ కొప్పుల సురేష్‌తో పాటు నాయకులు ప్రేమ్ కుమార్, పెరిక రమేష్, సాయి తరుణ్, తాహ తదితరులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# చెల్పూర్‌లో గౌడ యూత్ నూతన కార్యవర్గం ఎన్నిక

## అధ్యక్షులు గా పంజాల నాగరాజు..

## గౌడ యూత్ అభివృద్ధికి కృషి చేస్తామన్న నూతన కమిటీ

**కరీంనగర్/ హుజురాబాద్/ అక్టోబర్ 11 మన దునియా**

గ్రామంలో గౌడ (కౌండిన్య) యూత్ నూతన కార్యవర్గ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో పలువురు యువకులు వివిధ పదవులకు ఏకగ్రీవంగా/ఎన్నికైనట్లు వివరాలు అందుబాటులో ఉండగా, నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. గౌడ యూత్‌ను మరింత బలోపేతం చేయడంతో పాటు, యువత ఐక్యత, సంఘం అభివృద్ధి లక్ష్యంగా నూతన కమిటీ పనిచేయనుంది. ఈ ఎన్నికల్లో అధ్యక్షులు గా పంజాల నాగరాజు, ఉపాధ్యక్షుడిగా పంజాల నవీన్ (సన్నీ), ప్రధాన కార్యదర్శిగా పంజాల అరవింద్, కోశాధికారిగా పంజాల శివ, జాయింట్ సెక్రటరీగా పంజాల సుమంత్ ఎన్నికయ్యారు. అలాగే కార్యదర్శులుగా తరుణ్, కుమార్ బాధ్యతలు చేపట్టనున్నారు.

**యువత ఐక్యతే లక్ష్యం.. సంఘం అభివృద్ధికి కృషి**

నూతనంగా ఎన్నికైన కార్యవర్గం గౌడ యూత్ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ, యువతను ఐక్యంగా ముందుకు నడిపించేందుకు కృషి చేస్తామని తెలిపింది. సంఘం కార్యక్రమాల్లో యువత భాగస్వామ్యాన్ని పెంచుతూ, సామాజిక సేవా కార్యక్రమాలు, సంఘటిత కార్యాచరణ ద్వారా గౌడ సమాజ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని పేర్కొంది.

**సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాల సాధనకు కృషి**

గౌడ సమాజ చరిత్ర, ఆత్మగౌరవం, ఐక్యతను ప్రతిబింబించేలా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాల సాధనకు కృషి చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు. యువతలో చైతన్యం పెంపొందిస్తూ, సంఘం అభివృద్ధి కోసం అందరినీ కలుపుకొని ముందుకు సాగుతామని పేర్కొన్నారు.చెల్పూర్ గ్రామంలో గౌడ యూత్ నూతన కార్యవర్గం ఏర్పాటుతో యువతలో సంఘటిత భావన మరింత పెరుగుతుందని, రానున్న రోజుల్లో సంఘం ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాల ద్వారా సమాజ అభివృద్ధికి కృషి చేయాలని నూతన కమిటీ లక్ష్యంగా పెట్టుకుంది. నూతన కార్యవర్గానికి పలువురు శుభాకాంక్షలు తెలియజేస్తూ, సంఘం అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.



# నారాయణఖేడ్‌లో పరిశ్రమలు ఏర్పాటు చేయాలి

## - వలసలను నివారించి, ఎన్నికల హామీలను అమలు చేయాలి.

## - ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కన్వీనర్ చిరంజీవి.

**సంగారెడ్డి జిల్లా /నారాయణఖేడ్ /అక్టోబర్ 11 మన దునియా**

:నారాయణఖేడ్ నియోజకవర్గంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు క ల్పించాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ సంగారెడ్డిజిల్లా కన్వీనర్ చిరంజీవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ని యోజకవర్గంలో ఉపాధి అవకాశాలు లేక ప్రజలు ఇతర ప్రాంతాలకువలసవెళు న్నారని, ఈ పరిస్థితిని నివారిం చేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలనికోరారు. నియోజకవర్గంలోని అనేక గ్రామాలు, తండాల్లో ప్రజలు ఉపాధి అవకాశాలు లేక తీవ్రఇబ్బందులుఎదుర్కొంటు న్నారని ఆయన ఆయాన ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవ సాయంపై ఆధారపడి జీవిస్తున్న రైతులు, వ్యవసాయ కూలీలు, నిరుద్యోగ యువతకు స్థానికంగా పనులు ల భించకపోవడంతో కుటుంబాలను వదిలి ఇతర రాష్ట్రా లకు వలసవెళ్లాల్సినపరిస్థితిఏర్పడుతోందన్నారు. దీని వల్ల కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోవడం తో పాటు పిల్లల చదువులు, కుటుంబ జీవనంపై కూడా ప్రభావం పడుతోందని పేర్కొన్నారు.ఖేడ్ నియోజకవర్గం లోని గ్రామాలు, తండాల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. స్థానికంగా ప రిశ్రమలు ఏర్పాటు చేస్తే యువతకు ఉద్యోగ అవకాశా లు లభించడంతో పాటు రైతులు, కార్మికులు,చిన్నవ్యా పారులకు కూడా ఆర్థికంగా ప్రయోజనం చేకూరుతుం దని తెలిపారు. పరిశ్రమల ఏర్పాటుతో ప్రాంతీయ ఆర్థి కాభివృద్ధికి ఊతం లభిస్తుందని, స్థానిక ప్రజలకు ఉపాధి కల్పించడం ద్వారా వలసలను గణనీయంగా తగ్గించే అ వకాశం ఉంటుందని అన్నారు.ఎన్నికల సమయంలో ప్ర జలకు ఇచ్చిన హామీలను పాలకులు వెంటనే అమలు చేయాలని చిరంజీవి డిమాండ్ చేశారు. గ్రామాలు తం డాల్లో మౌలికసదుపాయాలనుమెరుగుపరచడంతో పా టు విద్య, వైద్యం, రహదారులు,




తాగునీరు, ఉపాధి వం టి సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో జాప్యం చేయకుండా అభివృద్ధి కార్యక్రమాలను వేగవం తంచేయాలని కోరారు. నియోజకవర్గ ప్రజలు ఉపాధి కో సం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ప రిశ్రమల స్థాపనకు అనువైన అవకాశాలను పరిశీలించి, యువతకు నైపుణ్య శిక్షణతో పాటుఉద్యోగాలు కల్పించే చర్యలు చేపట్టాలని కోరారు. ప్రజల సమస్యలను పరి ష్కరించి, ఎన్నికల హామీలను అమలు చేస్తూ నియోజక వర్గ సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం తక్షణ చర్యలు చేప ట్టాలని చిరంజీవి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు లక్ష్మణ్, సోహెల్, రహీం తదితరులు పాల్గొన్నారు.

# పుడమి పరిరక్షణలో విద్యార్థుల ముందడుగు...

## - పర్యావరణ పరిరక్షణలో పుడమి నాయకుల సేవలకు ప్రశంసలు

## - విద్యార్థులకు ప్రశంసా పత్రాల ప్రదానం

**సూర్యాపేట /నేరేడుచర్ల అక్టోబర్ 11 మన దునియా**

పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, ప్రకృతి సంరక్షణకు కృషి చేస్తున్న పీఎంశ్రీ జెడ్పీహెచ్ఎస్ నేరేడుచర్ల పాఠశాలకు చెందిన పుడమి నాయకులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ (సీజీఆర్), పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పర్యావరణ కార్యక్రమాల్లో విద్యార్థులు చూపిన చొరవను గుర్తిస్తూ ఈ ప్రశంసా పత్రాలను ప్రదానం చేశారు.సీజీఆర్ వ్యవస్థాపకులు కె. లక్ష్మారెడ్డి, అధ్యక్షురాలు లీలా లక్ష్మారెడ్డి చేతుల మీదుగా విద్యార్థులు ప్రశంసా పత్రాలు అందుకున్నారు. విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడంతో పాటు, ప్రకృతి సంరక్షణలో వారిని భాగస్వాములను చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, మెంటర్ టీచర్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# మడిపల్లిలో ఘనంగా దుర్గాదేవి విగ్రహ ప్రతిష్ఠ

## వైభవంగా నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం..

## అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన గ్రామ సర్పంచ్ తిరుమల వెంకటేష్- దుర్గాదేవి విగ్రహ దాత నేరెళ్ల దామోదర్ గౌడ్

**కరీంనగర్/జమ్మికుంట/, అక్టోబర్ 11/ మన దునియా**




జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో దుర్గామాత కమిటీ ఆధ్వర్యంలో శివాలయం సమీపంలో దుర్గాదేవి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ప్రారంభించారు. అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠతో గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా డప్పుచప్పుళ్లు, డీజే పాటలు, కోలాట బృందాల ప్రదర్శనల నడుమ అమ్మవారికి సంబంధించిన చీర, ముక్కుపుడక తదితర మంగళ వస్తువులను ఊరేగింపుగా మండపం వద్దకు తీసుకొచ్చారు. అనంతరం దుర్గాదేవిని అందంగా అలంకరించి, వేద మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమానికి దుర్గాదేవి విగ్రహాన్ని విరాళంగా అందించిన అమెరికాలో నివసిస్తున్న ప్రవాస భారతీయుడు నేరెళ్ల దామోదర్ గౌడ్ (ఎన్ఆర్ఐ, యూఎస్ఏ) సహకారం అందించారు. గ్రామంలో భక్తి భావాన్ని పెంపొందించడంతోపాటు ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణకు ఆయన అందించిన సహకారాన్ని పలువురు అభినందించారు. అనంతరం మడిపల్లి గ్రామ సర్పంచ్ మేకమల్ల తిరుమల వెంకటేష్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజూ ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కస్తూరి ప్రవీణ్ కుమార్, నాగపురి శ్రీనివాస్, దేవుని లోకేష్, అంబాల వినయ్, ఆర్. లోకేష్, మురళి, అరవింద్, రాకేష్, రాజేష్, వంశీ, వరుణ్, విక్రమ్, ఉదయ్ కిరణ్, రోహిత్, కంకణాల దేవదాస్ తదితరులు పాల్గొన్నారు. భక్తులు, యువకులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. దుర్గాదేవి విగ్రహ ప్రతిష్ఠతోపాటు నవరాత్రి ఉత్సవాల ప్రారంభం గ్రామంలో పండుగ వాతావరణాన్ని నింపింది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATEHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST-506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATEHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST-506349. TELANGANA STATE, TITEL-code: RNI NUMBER; TELTEL-2023/85680, Cell No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com